సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
బుధవారం 01 మే 2024
పేజీలు : 12


## కాసానికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



బాలాపూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30) : చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా నాలుగో డివిజన్‌లో స్థానిక నాయకులు సిద్దాల పద్మ - అంజయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మీర్పేట్ భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రెసిడెంట్ అర్కల కామేష్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి కార్పొరేటర్లు మమతా ప్రవీణ్ సిద్దాల లావణ్య బీరప్ప మేకల విజయలక్ష్మి కార్పోరేటర్లు మమతా ప్రవీణ్ రవీందర్ రెడ్డి, ధనలక్ష్మి రాజకుమార్, రేఖ లక్ష్మణ్, ముదిరాజ్ కోఆప్షన్ సభ్యులు జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాది ప్రజా ప్రభుత్వం



- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాం
- ఆరునూరైనా... ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం
- నీతి నిజాయతీ కల్గిన నాయకుడు రంజిత్‌రెడ్డి
- మహేశ్వరం నుంచి 25 వేల మెజార్టీ గ్యారంటీ
- బాలాపూర్ కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్



బాలాపూర్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30) : కేసీఆర్ అహంకారాన్ని అనగదొక్కి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ఇది పేద ప్రజల ప్రభుత్వమని, ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా పాలనను అందించే ప్రభుత్వమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలో బాలాపూర్ కూడలిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న రేవంత్ బీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగారు. ఎవ్వరెన్ని గిమ్మిక్కులు చేసిన ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరుతుంవదని ధీమా వ్యక్తం చేశారు. అందుకు చేవెళ్ల నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు. అన్నింటికంటే ముందుగా మహేశ్వరం నియోజకవర్గం నుంచే మన అభ్యర్థి రంజిత్‌రెడ్డికి 25 వేల పైచిలుకు మెజార్టీ వస్తుందని రేవంత్ అన్నారు. మళ్లీ మోడీ అధికారంలోకి వచ్చి తెలంగాణ రాష్ట్రానికి ఏమి చేయలేదని అన్నారు మతం పేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర నియోజకవర్గం ఇన్చార్జి అమరేందర్ రెడ్డి, కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, బడంగ్‌పేట, మీర్‌పేట కార్పొరేషన్లకు చెందిన కార్పొరేటర్లు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు కార్యదర్శులు అభిమానులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

***రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం : గడ్డం ప్రసాద్ కుమార్***

మోమిన్‌పేట్ : ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ చేసి తీరుతామని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని ఏజేఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో చేవెళ్ల పార్లమెంట్

మిగతా 2లో

## ప్రతి ఇంటికీ ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి

### కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30) : రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రతి పోలింగ్ స్టేషన్ లొకేషన్‌కు ఇంచార్జి అధికారులను నియమించామని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. మంగళ వారము టెలికాన్ఫరెన్సు ద్వార సంబంధిత అధికారులతో మాట్లాడుతూ... బిఎల్ఓలతో ప్రతి ఇంటికి ఓటరు స్లిప్లులు పంపిణి జరిగేలా చూడాలని, ఎన్నికల ముందు రోజు పోలింగ్ సిబ్బందికి వసతి ఏర్పాటు, పోలింగ్ రోజు మాక్ పోల్ నిర్వహణ, స్లిప్స్ అన్ని సరి చూసుకొని డిలిట్ చేయడం, పోలింగ్ రోజు నిర్వహించే

మిగతా 2లో

# కాసానిని గెలిపించుకుందాం



- కార్యకర్తలకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విజప్తి
- సమావేశంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే యాదయ్య
- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్న బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్

శంకర్‌పల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 30) : బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం నాడు శంకర్‌పల్లిలోని మన ఊరు గార్డెన్‌లో ఆ పార్టీ మండల, మున్సిపాలిటీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గత పది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకునే విధంగా కార్యకర్తలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చని స్థితిలో ఉన్నదని ఆమె అన్నారు. వంద రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీపై ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని, ప్రజలందరూ తిరిగి తెలంగాణ రాష్ట్ర సారథిగా కేసీఆర్ని కోరుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కేవలం తమ ఆస్తులను కాపాడుకోవడానికి వెళ్లిన కొందరు నాయకుల వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదని అన్నారు. శంకర్‌పల్లి మండలంలో పార్టీ పటిష్టంగా ఉందని, గతంలో ఎమ్మెల్యే

మిగతా 2లో

# బీజేపీతోనే రైతు సంక్షేమం

- రైతులను ధనవంతులను చేయడమే మోడీ లక్ష్యం
- చేవెళ్ల రైతులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటా
- చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 30) : భారతీయ జనతా పార్టీతోనే దేశంలోని రైతులందరికీ సంక్షేమం దక్కుతుందని బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో మంగళవారం బీజేపీ కిసాన్ మోర్చా సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రైతులు, పార్టీ కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తూ.. దేశంలోని రైతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేసిం దన్నారు. రైతులందిరిని ధనవంతులను చేయాలని ప్రధాని నరేంద్రమోడీ అనేక పథకాలు చేపట్టారన్నారు. సీఎం కిషాన్ సమ్మాన్ నిధి, కృషి సించాయ్ యోజన, ఫసల్‌బీమా యోజన వంటి పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ పథకాలను తెలంగాణ రైతాంగానికి అంద కుండా కుట్ర చేసిందన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించిన ఏకైక నాయకుడు ప్రధాని మోడీ అన్నారు. రైతులు తమ పంటలను దేశంలో ఎక్కడైన విక్రయించే అవకాశం కల్పించిన ఘనత బీజేపీదేనన్నారు. ప్రధాని నరేంద్రమోడీ పాలనలో గత పదేళ్లలో దేశంలో అభివృద్దిలో ఎంతో ముందుకెళ్లిందని తెలిపారు. దేశం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి నరేంద్రమోడీని ప్రధాని చేయాలని సూచించారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోనే

మిగతా 2లో





# మాది ప్రజా ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి...** నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్నర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వికారాబాద్ నియోజక వర్గం శాసనసభ్యులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ వికారాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ యాదవ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు ప్రతి కార్య కర్త సైనికుడిలా పనిచేయాలని ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి 500 కోట్లు మంజూరు అయ్యాయని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు రంజిత్ రెడ్డి కేంద్రం మంత్రి కావడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... 15 రోజులు నా గెలుపు కోసం పని చేస్తే ఐదు సంవత్సరాలు మీకోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, జిల్లా నాయకులు నరోత్తం రెడ్డి, ప్రసాద్ కుమార్, అన్యన్యా, మైపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్, సురేందర్, మహేందర్ రెడ్డి, మహంత్, స్వామి సుభాష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, మల్లారెడ్డి, రామ కృష్ణారెడ్డి, వేమారెడ్డి, మానేయ, వెంకటయ్య, గిరిసింగ్, ఆయా గ్రామా ల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** విధుల పట్ల, ఇ.వి.ఎం. యంత్రాల పని తీరుపై సంపూర్ణ అవగాహన కలిగి వుండాలని ఆదేశించారు. గ్రామాలలో శానిటేషన్ పై దృష్టి సారించి పిచ్చి మొక్కలు తొలగించడం, మురికి కాలవలను సుబ్రం చేయినీచడం, ప్రతి నర్సరీ లో మొక్కలకు నీరు పెట్టడం మొ క్కలు బాగా పెరిగే టట్లులు చూడాలని, ఎండాకాలం మొక్కలు ఎండి పోకుండా గ్రామా పంచాయతి ట్రాక్టర్ ద్వార నీరు పెట్టాలని గ్రామ పంచాయతి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాది హామీ పథకం క్రింద చేపట్టే పనులు 100 శాతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అవకశామున్న ప్రతి గ్రామంలో లేబర్ సమీకరణ జరగాలని, ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉపాది హామీ కూలీలు పని చేసే చోట ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, కూలీలు ఉదయమే పనిలోకి వచ్చి మధ్యాహ్నం వరకు ఇంటికి చేరుకునేలా చూ డాలని అన్నారు. ఈ సందర్బంగా మండలం వారిగా ఎమండలం లో ఎంత మంది లేబర్ సమీకరణ జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ టెలి కాన్ఫరెన్సు లో ట్రైని కలెక్టర్ ఉమా హారతి, డిపిఓ జయసుధ, డిఆర్డిఎ శ్రీనివాస్, ఏంపిడిఓలు, ఏంపిఓలు సంబంధిత అధికారులు ఉన్నారు.

# బీజేపీతోనే రైతు సంక్షేమం



**మొదటిపేజీ తరువాయి...** దేశ సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు గ్రామాలు అభివృద్ధి చెందా యని తెలిపారు. దేశ రక్షణకు అవసరమైన ఆయుధాలు, పరికరాలను భారత్ లోనే మనమే తయారు చేసు కునే స్థాయికి తీసుకొచ్చారని తెలిపారు. దేశంలో ఎయి ర్‌పోర్టుల నుండి మొదలుకుని రహదారులు, రైతువేది కలు, వైకుంఠదామాలు, సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత ప్రధాని మోడీకే దక్కిందన్నారు. బీజేపీ రిజర్వే షన్లకు వ్యతిరేకం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలా పేరు చెప్పి రాజకీయాలు చేస్తుందన్నారు. ముస్లింలను అభివృద్ధి పథంలో నడిపించేది నరేంద్రమోడీ నాయక త్వమేనని చెప్పారు. చేవెళ్ల ఎంపీగా తనకు అవకాశం ఇస్తే చేవెళ్ల ప్రాంతాఅభివృద్ధి కోసమే పనిచేస్తానని చెప్పారు. తాత, తండ్రి చూపించిన మార్గంలోనే ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధిస్తుందన్నారు. మోడీని మరోసారి దేశ ప్రధాని కాకుండా ఎవరు అపలేరని ధీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ విజన్, మోడీ నాయకత్వానికి ఆకర్శితులై కాంగ్రెస్, బీఆర్ఎస్‌పార్టీల నుంచి బీజేపీలో పెద్ద ఎత్తున్న చేరుతున్నారని చెప్పారు. అనంతరం చన్‌వెల్లి, మీర్జగూడ, రేగడిఘనాపూర్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జీ ఆచారి, సీనియర్ నాయకులు అంజన్‌యాదవ్, కంజర్ల ప్రకాష్, ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి, జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, మండల ప్రధాని కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, మాజీ సర్పంచులు సామ మాణిక్యరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జంగం శివనందం, నాయకులు సామ కృష్ణారెడ్డి, నాగార్జున్‌రెడ్డి, వైభవ్‌రెడ్డి, పత్తి సత్యనారాయణ, అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, బీజేపీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

***కేవీఆర్ వెంటే చేవెళ్ల ప్రజలు : కొండా సంగీతా రెడ్డి ధీమా***

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : చేవెళ్ల ప్రజానీకం అంత బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి (కేవీఆర్)ని వెన్నంటే ఉన్నారని కొండా సంగీతా రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గంలోని ధర్మసాగర్, పెద్ద మంగళారం ప్రాంతంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీతారెడ్డి మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ పట్ల కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి పట్ల ప్రజల్లో సానుకూల వాతావరణం కనిపిస్తుందని అన్నారు. మే 13న జరగనున్న పోలింగ్‌లో కులమతాలకు అతీతంగా ప్రజలంతా కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించబోతున్నారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో చేవెళ్లలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అభివృద్ధి జరుగలేదని, అర్హులైన చాలా మందికి సంక్షేమం పథకాలు అందనేలేదని సంగీతారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్న సంగీతారెడ్డి... వారి సమస్యలు పరిష్కరించేందుకు శాయశక్తులకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. పెద్ద మంగళారం గ్రామంలో ప్రత్యేకంగా పాఠశాలను ఏర్పాటు చేయాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంకల్పించారని, ఆయన ఎంపీగా ఎన్నిక కాగానే ఇందుకు సంబంధించిన కార్యాచరణ ముందుకు సాగుతుందని సంగీతారెడ్డి చెప్పారు. స్థానికంగా ఉన్న ఇండ్లు, పెన్షన్ల సమస్యను కూడా పరిష్కరిస్తామని, అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలను అందించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఇంటింటి ప్రచారంలో నియోజకవర్గంకు చెందిన బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కేవీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

***మహేశ్వరం కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు భారీ షాక్***

మహేశ్వరం : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీకి ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి మద్దతు పెరుగుతోంది. ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎనిమిది మంది కార్పొరేటర్లు భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్‌లు కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 32వ డివిజన్ కార్పొరేటర్ వేముల నర్సింహా, 36వ డివిజన్ కార్పొరేటర్ మల్లేష్ ముదిరాజ్, 28వ డివిజన్ కార్పొరేటర్ అరుణా ప్రభాకర్ రెడ్డి, కొ-ఆప్షన్ మెంబర్ ఎల్లమ్మ, బీఆర్ఎస్‌కు చెందిన 12వ డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్, 31వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి రాజు, 44వ డివిజన్ కార్పొరేటర్ జ్యోతి కిషోర్, 2వ డివిజన్ కార్పొరేటర్ గౌరీ శంకర్, భారతీయ జనతా పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమని అన్నారు. నరేంద్ర మోడీని మరోసారి దేశ ప్రధానిని కాకుండా ఎవ్వరూ ఆపలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ విజన్, మోదీ నాయకత్వానికి ఆకర్షితులైన చాలా మంది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గుడ్ బై చెప్పి బీజేపీలో చేరుతున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఎనిమిది మంది కార్పొరేటర్ల చేరికతో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ ఖాతాలో చేరుతుందని ఆయన చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో మీర్ పేట్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని.. మన కొత్త పాలక వర్గం రాగానే కేంద్రం నుంచి వచ్చే ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేసుకుందామని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాసానిని గెలిపించుకుందాం

**మొదటిపేజీ తరువాయి...** ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీని, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇవ్వాలని కార్యకర్తలను కోరారు. ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... శంకర్‌పల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో పనిచేసిన నాయకులు ఇంకా పార్టీలోనే ఉన్నారని, ఇతర పార్టీలోకి వెళ్లిన నాయకుల వల్ల పార్టీకి నష్టం లేదని తెలిపారు. శంకర్‌పల్లి మండలంలో పార్టీ బలంగానే ఉందని, నాయకులు కార్యకర్తలు ఆందోళన చెందకుండా పార్టీ కోసం కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ... చేవెళ్ల గడ్డ అంటేనే అది బీఆర్ఎస్ అడ్డఅని, కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తే చాలని యాదయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మి ఒక్కసారి ఓటేసినందుకే ప్రజలు బాధ పడుతున్నారని, రెండో సారి ఎట్టి పరిస్థితుల్లో ఆ తప్పు చేయరని, పేదల బాంధవుడు కేసీఆర్ పంపిన నాయకుడికే ఓటు వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అయితే కార్యకర్తలు చిత్తశుద్ధితో కృషి చేస్తే చేవెళ్ల గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. వరుసగా రెండుసార్లు ఈగడ్డపై బీఆర్ఎస్ పార్టీ నుంచే ఎంపీలు గెలిచారని, ఈ సారి కాసానిని కూడా గెలిపించి కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయాన్ని బహుమతిగా అందజేయాలని యాదయ్య కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్చార్జి రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ శశిధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ వెంకటేష్, నాయకులు గోవర్ధన్ రెడ్డి, దండు సంతోష్, వేణుగోపాల్ రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు శ్రీనివాస్, సత్యనారాయణ మాజీ సర్పంచ్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

***కారు గుర్తుకు ఓటేద్దాం ః కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిద్దాం***

దోమ ః గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. మంగళవారం దోమ మండల పరిధిలోని తిమ్మాయపల్లి సమీపంలోని ఎస్ జి గార్డెన్స్ లో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ... గత 10 ఏళ్లుగా బిఆర్ఎస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాయమాటలు చెప్పి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేక ఏర్పడిందని, ఇప్పటికైనా చేసిన తప్పుని సరిదిద్దుకోవాలని ఆలోచిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని అనుకుంటున్నారని అన్నారు. డిసెంబర్ 9న అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి తిరిగి ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తామని అనడం దానికి తోడు దేవులపై ఒట్టు వేయడం ఎంతవరకు సమంజసమని, ఇది కేవలం ఓట్ల కోసం రాష్ట్ర ప్రజలను మరోసారి మభ్యపెట్టే పనేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటుగా తులం బంగారం అని ఇస్తామని చెప్పిన మాట ఏమైందని అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయమాటలను నమ్మొద్దని, టిబిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, బీసీ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... ప్రజలందరూ ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. రానున్న రోజుల్లో చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధికి బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి తన వంతు కృషి అందజేస్తామని అన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ... బిఆర్ ఎస్ పార్టీ తరఫున కాసాని జ్ఞానేశ్వర్‌ను ప్రకటించిన తరువాత ఒక వ్యక్తి బీసీలకు దమ్ము ధైర్యం ఉంటే తమ ఓటు తాము వేసుకొని బీసీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. అలాంటివారికి బుద్ధి చెప్పడానికైనా బీసీలందరూ ఏకమై బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దోమ మండల జడ్పిటిసి నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ మల్లేశం, దోమ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్, మాజీ మండల సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు రాజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లక్ష్మయ్య, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఫిర్యాదులకు సీ -విజిల్ యాప్

- పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా
- వంద నిమిషాల్లోనే చర్యలు
- జిల్లా వ్యాప్తంగా 40 ఫిర్యాదుల పరిష్కారం
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30)ః బాధ్యతగల పౌరులుగా ఎన్నికలలో అక్రమాలు, ఉల్లంఘున పై ఫిర్యాదు చేయాలనుకుంటే సి – విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు. ఎలక్షన్ కమిషన్ రూపొందించిన సి – – విజిల్ ను మొబైల్ లో గూగుల్ పే – స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని,మొబైల్ నందు నెంబర్ ద్వారా దానిలో రిజిస్టర్ చేసుకోవాలి తదుపరి ఓటిపి వస్తుందని దానిని నమోదు చేస్తే సి – విజిల్ యాప్ సిద్ధమైనట్లే అని, దాని ద్వారా మీరు ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదు చేయొచ్చని ఎన్నికల అధికారి అన్నారు. ఎన్నికల నియమావళి కి భిన్నంగా ఉన్న దేనిపైన అయిన ఫిర్యాదు చేయొచ్చని సి– విజిల్ యాప్ ద్వారా ఎవరైనా డబ్బు పంపకాలు, ఉచితాలు, ఓటర్లనుప్రలోభ పెట్టిన,మద్యం సరఫరా చేసిన,నేరపూరిత చర్యలతో భయభ్రాంతులకు గురిచేసిన, లెక్కకు మించిన ఖర్చు చేసిన, మతపరమైన ప్రసంగాలు చేసిన, ఫిర్యాదులు తాజాగా ఫోటోలు తీసి మరియు వీడియోలు, ఆడియో రికార్డ్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని ఎక్కడైతే ఎన్నికల కోడ్ ఉల్లంఘున జరిగిందో దానికి సంబంధించిన ఫోటో లేదా వీడియో, తీసి యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు.

**వంద నిమిషాల్లోనే చర్యలు:**

100 నిమిషాల లోపే ఉల్లంఘున పై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.సి-విజిల్ యాప్ లో అప్లోడ్ చేసిన ఫిర్యాదులను చేసిన వెంటనే జిల్లా ఎన్నికల అధికారి నియంత్రణలో గల మానిటరింగ్ సెల్ కు తెలుస్తుందని,తదుపరి ఐదు నిమిషాలలోపు క్షేత్ర పరిశీలన అధికారి అయిన ఎఫ్.ఎస్. టి బృందం విచారణ నిమిత్తం పంపబడుతుందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం 15 నిమిషాల్లో ఫిర్యాదులో తెలిపిన స్థలమునకు చేరుకొని క్షేత్ర విచారణ చేసి 30 నిమిషాలలో వివరాలు సేకరిస్తారు తమ నివేదికను సంబంధిత రిటర్నింగ్ అధికారికి నివేదిస్తారు. దానిపై రిటర్నింగ్ అధికారి 50 నిమిషాల్లో నివేదికను పరిశీలించి ఎన్నికల నియమావళి ఉల్లంఘున జరిగినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**24 గంటలు సీ – విజిల్ యాప్పై పర్యవేక్షణ:**

కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు సి – విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్లను, గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.సి-విజిల్ లో ఫిర్యాదు చేసే వ్యక్తులు పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేయాలని,తీరా ఆ ప్రదేశానికి చేరుకునే లోపు ఆధారాలు లేకుండా ఉండటం వలన సమయం వృధా చేయటం జరిగిందని, క్రితం లో ఇలాంటి పొరపాట్లు గమనించడం జరిగిందన్నారు. కావున ఆధారాలు పక్కా రుజువులతో ఉన్నప్పుడే ఫిర్యాదులు చేయాలని తెలిపారు.

**జిల్లా వ్యాప్తంగా 40 ఫిర్యాదులు పరిష్కారం:**

..జిల్లావ్యాప్తంగా ఈ రోజు వరకు సి- విజిల్ యాప్ ద్వారా 40 కేసులు పరిష్కరించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.

# బీఆర్ఎస్ మీకు అండగా ఉంటుంది

- ఆరు గ్యారంటీలు నోచుకోని ప్రజలు.
- కాంగ్రెస్ వాళ్ళ మాటలు నమ్మొద్దు
- కరెంట్ లేదు, రుణమాఫీ లేదు....ఓట్లు అడుగుతే తరిమి తరిమి కొట్టండి
- టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించండి
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



బషీరాబాద్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30): మరోసారి మోసపోకుండా కారు గుర్తుకు ఓటు వేసి పొరపాటును సరిదిద్దుకుందామని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రజలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం బషీరాబాద్ మండలం లోని నావల్గా, కశిం పూర్,మంతట్టి గ్రామాలలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్లో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రమాణం చేయాల్సింది దేవుళ్ళ మీద కాదు నీ కుటుంబ సభ్యులపై ఒట్టు పెట్టి చెప్పు ఆగస్టు 15న రుణమాఫీ చేస్తా అని ప్రజలకు హామీ ఇవ్వాలన్నారు. గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను రుణమాఫీ పై రైతులు నిలదీయాలన్నారు. గ్యారెంటీల పేరుతో మోసం చేసి రైతుబంధును కూడా నిలిపివేసే ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు.మరోసారి మోసపోకుండా కారు గుర్తుకు ఓటు వేసి పొరపాటును సరిదిద్దుకుందామని అన్నారు. బిజేపికి ఓటు వేస్తే గ్రామాలకు, రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. రెండు దఫాలుగా ఎంపీలుగా ఉన్న వ్యక్తులు తాండూరుకు ఏం చేశారో ప్రజలు గ్రహించాలని తెలిపారు. ఎన్నికలు రాగానే కొండా సూటుబూటు మార్చి పంచకట్టుతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నాడు.ఎన్నికలు అయిపోగానే మల్లా ఐద్దేళ్ళు మీకు కనిపించకుండా పోతాడు అని ఏద్దేవా చేశారు. కార్యక్రమంలోజడ్పి వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి శ్రీశైల రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, వైస్ ఎంపీపీ అన్నపూర్ణ, అశోక్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ బిజెపితోనే సాధ్యం

- మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దు
- మాదిగలను దశాబ్ద కాలం పాటు అణిచివేతకు గురి చేసిన బిఆర్ఎస్
- మాదిగలు కమలానికి ఓటేసి కొండను భారీ మెజారిటీతో గెలిపించాలి
- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ
- ఎస్సీ వర్గీకరణ జరిగితే మాదిగల న్యాయం చేకూరుతుంది
- బిజెపి చేవెళ్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30): ఎస్సి వర్గీకరణ బిజెపితోనే సాధ్యమని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా అణిచివేతకు గురిచేసిందని ఆయన ఆరోపించారు. మాదిగలను రాజకీయంగా అణగదొక్కుతున్న కాంగ్రెస్ పార్టీకి మాదిగలు ఎవరు కూడా ఓటు వేయొద్దని ఆయన చెప్పారు.మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రం సమీపంలోని హరిత రిసార్ట్ లో చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి ఏర్పాటుచేసి ఆయన విలేకరుల సమావేశం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి ముఖ్యమంత్రిని దళితుడిని చేస్తానని చెప్పి కెసిఆర్ మాట తప్పారని ఆరోపించారు. అకారణంగా డిప్యూటీ సీఎంగా ఉన్న రాజయ్య ను కెసిఆర్ భర్తరఫ్ చేసినట్టు చెప్పారు. దళితులకు ఎక్కడ మూడెకరాల భూమి ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా మాదిగలను గత 30 సంవత్సరాలుగా మోసం చేస్తూ వచ్చిందని ఆరోపించారు. కానీ బిజెపి దళితులను అక్కున చేర్చుకుని, ఎస్సి వర్గీకరణకు మార్గం సుగమం చేసిందన్నారు. మూడోసారి ప్రధానమంత్రి అయ్యే నరేంద్ర మోడీకి అండగా మాదిగలు నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన నొక్కి చెప్పారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిలంతా ఏ పార్టీలో ఉన్న కమలం పువ్వు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ జరిగితే మాదిగలకు న్యాయం జరుగుతుందన్నారు. మాదిగల మేలు కోసం గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ కంకణం కట్టుకున్నారని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తి అయ్యి బీజేపీ అధికారంలోకి రాగానే ఎస్సీ వర్గీకరణ పూర్తవుతుందని ఆయన పేర్కొన్నారు. దేశం మొత్తం మోడీ వైపే చూస్తుందని అన్నారు. కావున ప్రజలందరూ కమలం పువ్వుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, బిజెపి జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, మహాజన్ సోషల్ లిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్, బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, సీనియర్ నాయకులు పాండు గౌడ్, పెద్దింటి నవీన్ కుమార్, వడ్ల నందు, కోటిపల్లి ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని చిగుర్లపల్లి రమేష్ గ్రౌండ్ లో మాదిగ సామాజికవర్గం నాయకులు, కార్యకర్తలు తదితరులు సమావేశం నిర్వహించారు.



# డిపో మేనేజర్ వేధింపులు భరించలేక ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య



యాలాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్30)ః డిపో మేనేజర్ వేధింపులు భరించలేక ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన యాలాల మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...దౌలాపూర్ గ్రామానికి చెందిన రాజప్ప (50) తాండూరు ఆర్టీసీ డిపోలో గత ఐదు సంవత్సరాలుగా డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.మృతునికి భార్య కృష్ణవేణి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లాడు. ఎంతసేపటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం దగ్గర వెతికారు.పొలంలో ఉన్న చింత చెట్టుకు ఉరేసుకొని విగత జీవిగా వేలాడుతూ కనిపించాడు. కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి ఏఎస్ఐ రాజశేఖర్ చేరుకుని రాజప్ప మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతుడు తన మృతికి కారణం అధికారులు వేధింపులేనని లేఖలో పేర్కొన్నాడు.మృతుని కుమారుడు శ్రవణ్ కుమార్ తన తండ్రి రాజప్ప పని ఒత్తిడి కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు చేశాడు. రాజప్ప మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని కుమారుడు శ్రవణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

- రంజిత్ రెడ్డి సతీమణి సీతారెడ్డి
- మైతబ్ ఖాన్గూడలో చలివేంద్రంను ప్రారంభించిన టీటీడి మెంబెర్ సీత రెడ్డి



నవాబుపేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30): ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సతీమణి సీతా రెడ్డి తెలిపారు. మంగళవారం ఆమె మై తాప్ ఖాన్ గూడ మాజీ సర్పంచ్ భర్త అనిత రంగారెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు ఆమె మాట్లాడుతూ....తీవ్రమైన ఎండల కారణంగా ప్రజల దహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మైతాబ్ ఖాన్ గూడ సర్కిల్ కావడంతో ఎందరో ప్రజలు అక్కడ వేచి ఉంటారని, కావున వారి దాహాన్ని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసిన సీనియర్ నాయకులు రంగారెడ్డిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ రాజు, శ్రీకాంత్ రెడ్డి, మాల మహేందర్, శ్రీనివాస్ రెడ్డి, శివరాజ్, బీర్బల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేసే రంజిత్‌రెడ్డిని గెలిపించుకోవాలి

## -అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే నాయకుడు రంజిత్‌రెడ్డి -రంజిత్‌రెడ్డి సతీమణి సీతారంజిత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 30) ఃఅభివృద్ధి ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని గెలిపించుకోవాలని రంజిత్‌రెడ్డి సతీమణి సీతారంజిత్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రజాసేవ చేసే రంజిత్‌రెడ్డిని గెలిపించుకుంటే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. రంజిత్‌రెడ్డిని గెలిపిస్తే ఐదేళ్లు చేవెళ్ల ప్రజలకు సేవ చేస్తాడని, ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తు.చ తప్పకుండా అమలు చేయడానికి ఆయన సిద్ధంగా ఉన్నారన్నారు. ఆరు గ్యారంటీలను ప్రజలకు అందించే బాధ్యత రంజిత్‌రెడ్డిది అని, కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఐదేళ్లు ఎంపీగా ఉండి ప్రజాసేవతో పాటు ఆరోగ్య సేవలు అందించారని తెలిపారు. మరోసారి ఆయనను గెలిపించుకుంటే ఈ ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలందిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత, ప్రధాన కార్యదర్శి గోనే సరిత, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజ, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, ఎండీ జహంగీర్, రాంచంద్రయ్యగౌడ్, అనంతరాములగౌడ్, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, నాయకులు కుంచం కుమార్, రాంరెడ్డి, వనం లక్ష్మికాంత్‌రెడ్డి, పెంటయ్యగౌడ్, కొత్తకాపు నర్సింహ్మారెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మద్దెల జంగయ్య, బురాన్ సురేష్ తదితరులు ఉన్నారు.

# “పది”లో మాడ్గుల మండల టాపర్‌గా రాజమోని చరణ్‌తేజ

## 9.8 జి.పి.ఏతో ప్రతిభచాటుకున్న ఇర్విన్ మాజీ సర్పంచ్ తనయుడికి పాఠశాల అధ్యాపక బృందం, స్థానికులు అభినందనలు




ఉత్తమ ప్రతిభను చూపిన విద్యార్థులను సత్కరిస్తున్న పాఠశాల అధ్యాపకులు



పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన చరణ్‌తేజ

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 30): మాడ్గుల మండలం ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తచేసిన తాజా మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలత జంగయ్యయాదవ్ దంపతుల చిన్న కుమారుడు రాజమోని చరణ్‌తేజ మంగళవారం వెలువడ్డ పదవతరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో 9.8 జి.పి.ఏ సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. అదే విధంగా ఇదే పాఠశాలకు చెందిన కేశమోని నందిని, కళ్ళెం అఖిల, కోర్పూరి శ్రీజలు 9.7 జి.పి.ఏ, మారం సత్యంశ్రీ, ఎస్. తేజశ్రీ, మాదాసు అక్షితలు 9.5 జి.పి.ఏ, దామర్ల అనూష 9.3 జి.పి.ఏ, కాలే బిన్నిత, జెల్ల శిరీష, కేశమోని భార్గవిలు 9.2 జి.పి.ఏ సాధించారు. అదే విధంగా భవనం పౌర్ణమి, గుండె మేఘన, పందుల మేఘన, పందుల భరత్‌తో పాటు మరో 15మంది విద్యార్థులు 9.0 జి.పి.ఏ సాధించారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో 9.8 జి.పి.ఏ సాధించి మండల టాపర్‌గా నిలిచిన ఇర్విన్ మాజీ సర్పంచ్ కుమారుడు రాజమోని చరణ్‌తేజ, ఇతర విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వతాలు, టి యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కోశాధికారి పులికంటి మొగులయ్య, పాఠశాల అధ్యాపక బృందం శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా తమ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చరణ్‌తేజ పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలువడం పట్ల ఇర్విన్ మాజీ వార్డుసభ్యులు కొప్పుల శివరాజ్‌గౌడ్, ఈసం తుప్పలయ్యగౌడ్, బిఆర్ఎస్ నాయకులు గుండె ఎల్లయ్యగౌడ్, బెల్లంకొండ రవిలతో పాటు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకోసం బీసీలు ఐక్యమవ్వాలి

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 30): బీసీ సంఘాలు ఏకమై చేవేళ్ళ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్ పిలుపునిచ్చారు. కాసాని గెలుపుకోసం మంగళవారం మండలంలోని ధన్నారం,చిప్పలపల్లి గ్రామాలలో బీసీ సంఘాలతో సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కాకి దశరథ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బీసీలకు ప్రాధాన్యతను ఇస్తూ కాసాని జ్ఞానేశ్వర్‌కు చేవేళ్ళ పార్లమెంట్ అభ్యర్థిగా టికెట్ ఇచ్చారన్నారు. రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంక్‌గానే చూస్తున్నాయని బీసీలంతా ఏకమైతే చేవేళ్ళలో కాసాని గెలుపు అసాధ్యం కానేకాదని పేర్కొన్నారు.బీసీలు ఐక్యంగా ఉండరనే భావనను తొలగించుకుని సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న కాసానికి మద్దతు పలుకుదామన్నారు. జ్ఞానేశ్వర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపితే బీసీల గొంతును పార్లమెంట్‌లో వినిపిస్తారని దశరథ సూచించారు. చేవేళ్ల గడ్డపై ఇప్పటి వరకు అవకాశం రాని బీసీ నేత కాసాని అవకాశం రావడం గర్వించదగ్గ విషయమన్నారు.సమిష్టి కృషితో మన నాయకుని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కాకి రాములు, పిట్లల మల్లేష్, పిట్టల భాస్కర్, ఎడ్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

## పి.సాయిచరిత కి మండలంలో ప్రథమ స్థానం : ప్రిన్సిపాల్ ధనుంజయ్



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని సాయి చరిత 9.8

.మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 30): మోడల్ స్కూల్లో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి మార్చి నెలలో నిర్వహించిన పదవ తరగతి వార్షిక పరీక్షలలో 98 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 93 మంది ఉత్తీర్ణత సాధించి 95% ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ ధనుంజయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం వే లువడిన పదవ తరగతి ఫలితాల్లో పి.సాయిచరిత 9.8 జీపిఏ సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిందనీ అన్నారు. హెచ్. మహిమలక్ష్మి 9.5 జీపిఏ, ఆర్. లావణ్య 9.5 జీపిఏ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు.డి.నందిని, సయ్యద్ సాదియా బేగం, పి జగన్, ఈ శివ చరణ్, సిహెచ్ రాఘవేందర్ అను అయిదుగురు విద్యార్థులు 9.2జీపీఏ సాధించి తృతీయ స్థానంలో నిలిచారనీ ఆయన అన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మరియు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ ధనుంజయ్ అభినందించారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధిస్తామని ఆయన తెలిపారు.



మహిమ లక్ష్మి 9.5



లావణ్య 9.5

# పదవ తరగతి పరీక్షల్లో మండలంలో 81 శాతం ఉత్తీర్ణత

- మండలంలో 100% ఉత్తీర్ణతతో టంగటూర్ ఫస్ట్
- మహాలింగాపురం 68% ఉత్తీర్ణతతో లాస్ట్
- ఎంఈఓ హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న జనవాడ స్కూల్లో కేవలం 69 శాతం ఉత్తీర్ణత





శంకర్పల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 30) పదవ తరగతి పరీక్షల్లో శంకరపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 81 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కేవలం టంగుటూరు, తెలంగాణ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, గురుకుల బాలికల విద్యాలయం( మొయినాబాద్) పాఠశాలలో మినహా మిగతా పాఠశాలలో అంతట మాత్రమే ఉత్తీర్ణత నమోదయాయి. మండలంలో మొత్తం 634 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 516 మంది ఉత్తీర్ణత సాధించగా, 118 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. కేవలం టంగుటూరు పాఠశాలలో 100% ఉత్తీర్ణత , బాలికల గురుకుల పాఠశాలలో 97% విద్యార్థులు , తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 95% ఉత్తీర్రత సాధించారు. శంకర్ పల్లి ఆదర్శ పాఠశాలలో మధుప్రియ 9.7జిపిఏ సాధించగా, టంగుటూరు పాఠశాలలో శ్రావణి 8.2 జిపిఏ సాధించింది. 68% ఉత్తీర్ణతతో మాలింగావురం, ఎంఈఓ అక్బర్ మాస్టర్ గా పనిచేస్తున్న జన్వాడ ఉన్నత పాఠశాలలో 69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి చివర్లో నిలిచారు. ఎంఈఓ అక్బర్ హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న స్కూల్లో ఇంత తక్కువ ఉత్తీర్ణత రావడంతో పాఠశాల పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో తక్కువ ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులపై నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు పేద విద్యార్థుల కోసం కోట్ల రూపాయల నిధులు ఖర్చు పెడుతుంటే, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థుల ఉత్తీర్ణత తీసుకురావడంలో విఫలమవుతున్నారు. ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల ఉత్తీర్ణత పెంచడంలో పోటీపడుతుంటే, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులలో కొంతమంది మాత్రం పాఠశాలలకు వెళ్లకుండా రియల్ ఎస్టేట్ మరియు చిట్టిల వ్యాపారాలు చేసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల మరియు జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతోనే ప్రభుత్వ పాఠశాలలో అధోగతి పాలవుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు వెంటనే ప్రభుత్వ పాఠశాలలో సమయపాలన లేకుండా, పాఠశాలకు వచ్చే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .

# కారు గుర్తుకు ఓటేద్దాం... కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిద్దాం..

- మాజీమంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి
- కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సభితా ఇంద్రారెడ్డి

దోమ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30)ః గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. మంగళవారం దోమ మండల పరిధిలోని తిమ్మాయపల్లి సమీపంలోని ఎస్ జి గార్డెన్స్ లో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత 10 ఏళ్లుగా బిఆర్ఎస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాయమాటలు చెప్పి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేక ఏర్పడిందని, ఇప్పటికైనా చేసిన తప్పుని సరిదిద్దుకోవాలని ఆలోచిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని అనుకుంటున్నారని అన్నారు. డిసెంబర్ 9న అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి తిరిగి ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తామని అనడం దానికి తోడు దేవులపై ఒట్టు వేయడం ఎంతవరకు సమంజసమని, ఇది కేవలం ఓట్ల కోసం రాష్ట్ర ప్రజలను మరోసారి మభ్యపెట్టే పనేనని అన్నారు. ఇచ్చిన హామీల అమలు ఏమయిందని ఆమె ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు ఇప్పటికైనా ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటుగా తులం బంగారం అని ఇస్తామని చెప్పిన మాట ఏమైందని అన్నారు. కావున ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయమాటలను నమ్మొద్దని, టిబిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, బీసీ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ..... ప్రజలందరూ ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. రానున్న రోజుల్లో చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధికి బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి తన వంతు కృషి అందజేస్తామని అన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ తరపున కాసాని జ్ఞానేశ్వర్ ను ప్రకటించిన తరువాత ఒక వ్యక్తి బీసీలకు దమ్ము ధైర్యం ఉంటే తమ ఓటు తాము వేసుకొని బీసీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. అలాంటివారికి బుద్ధి చెప్పడానికైనా బీసీలందరూ ఏకమై బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దోమ మండల జడ్పిటిసి నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ మల్లేశం, దోమ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్, మాజీ మండల సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు రాజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లక్ష్మయ్య, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



# పదిలో మేడ్చల్ జిల్లాలో బాలికలదే హవా..

- బాలికలు 92.03 శాతం
- బాలురు 85.35 శాతం ఉత్తీర్ణత
- ఓవరాల్ గా మేడ్చల్ జిల్లాలో 89.61 శాతం ఉత్తీర్ణత
- 1,652 మందికి పదికి – పది జీ.పీ.ఏ
- గత ఏడాది జిల్లాకు 14 ర్యాంక్ – 90.72 శాతం ఉత్తీర్ణత
- అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఫలితాలు పెరుగుతాయి
- జిల్లా విద్యా శాఖ అధికారిణి విజయ కుమారి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30)ః పదో తరగతి ఫలితాల్లో మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా రాష్ట్రంలో 27వ స్థానానికి పడిపోయింది. గత ఏడాది 90.72 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 14 వ స్థానంలో నిలిచిన మేడ్చల్ జిల్లా ఈ సారి 89.61 శాతం ఉత్తీర్ణత ను సాధించి రాష్ట్రంలో 27వ స్థానానికి పడిపోయింది. జెస్ట్ 1.31శాతం తేడాతో 13 ర్యాంకుల కిందికి పడిపోయిందన్న మాట. పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగిన విషయం తెలిసిందే. పరీక్షలు ముగిసిన తర్వాత 28 రోజులకు విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం మంగళవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ లో పది ఫలితాలను విడుదల చేశారు. ఇందులోమేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా విద్యార్థులు 89.61శాతం ( దాదాపు 90 శాతం ) ఉత్తీర్ణతను సాధించారు. జిల్లాలో 41,879 మంది విద్యార్థుల ఉత్తీర్ణత: జిల్లా వ్యాప్తంగా, ఈ సారి 46,736 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాశారు. అందులో 41,879 మంది (89.61 శాతం) విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. ఇందులో, 896 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులున్నారు.

**92.03 శాతం ఉత్తీర్ణత తో బాలికలదే పై చేయి:**

బాలురతో పోల్చుకుంటే ఈ పరీక్షల్లో కూడా ఎప్పటిలాగే బాలికలే అధిక ఉత్తీర్ణతను సాధించారు. ఈ సారి జిల్లా నుంచి 22,544 మంది బాలికలు పరీక్ష రాయగా అందులో 20,748 మంది ( 92.03 శాతం ) బాలికలు ఉత్తీర్ణులయ్యారు. కాగా,గత ఏడాది 92.42 శాతం ఉత్తీర్ణత పొందారు.

**బాలుర ఉత్తీర్ణత 87.35 శాతం:**

ఇక ఈ పరీక్షల్లో బాలురు 87.35 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ సారి జిల్లా నుంచి 24,192 మంది బాలురు పరీక్షలు రాసి 21,131 మంది (87.35 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఇదిలా ఉండగా, గత సంవత్సరం మాత్రం 89.10 శాతం ఉత్తీర్ణత సాధించారు.

**పదికి – పది జీపీఏ, 1652 మంది విద్యార్థులకు:**

ఇక ఈసారి జిల్లా కు చెందిన 1, 652 మంది విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించటం విశేషం. గత ఏడాది జిల్లా నుంచి 1,099 మంది విద్యార్థులు మాత్రమే పదికి పది జీ.పీ.ఏ ను సాధించారు.

**జిల్లాలో మండలాల వారిగా ఫలితాలు:**

టెన్త్ ఫలితాలకు సంభందించి మండలాల వారీగా సాధించిన ఫలితాల వివరాలు ఇలా ఉన్నాయి. ఇందులో, జిల్లాలో మేడిపల్లి మండలం 93.52 శాతం ఫలితాలు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా, మల్కాజిగిరి మండలం మాత్రం 86.68 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది. మిగిలిన వాటిలో కూకట్ పల్లి మండలం 92.88 శాతంతో రెండవ స్థానంలో, 91.43 శాతంతో మేడ్చల్ మూడవ స్థానంలో , 90.95 శాతం తో బాచుపల్లి నాల్గవ స్థానంలో, 90.49 శాతంతో దుండి గల్ ఐదవ స్థానంలో, 90.24 శాతంతో కుత్బుల్లాపూర్ ఆరవ స్థానంలో , 88.15 తో ఉప్పల్ ఏడవ స్థానంలో, 88.12 స్తాతం తో అల్వాల్ ఎనిమిదవ స్థానంలో, 88.07 తో కీసర 9 వ స్థానంలో, 87.85 తో ఘట్ కేసర్ పదవ స్థానంలో, 87.53 శాతం తో శామీర్ పేట 11వ స్థానం, 87.21 శాతం తో కప్రా మండలం 12వ స్థానంలో, 86.68 శాతం ఉత్తీర్ణతతో బాలానగర్ 13 వ స్థానంలో నిలిచాయి.

**అడ్వాన్స్డ సప్లిమెంటరీ పరీక్షల్లో 6 నుంచి 7 శాతం ఫలితాలు పెరుగుతాయిః డి.ఈ.వో విజయ కుమారి**



గత సంవత్సరం తో పోల్చుకుంటే కేవలం వన్ పర్సంటేజ్ మాత్రమే రిజల్ట్ తగ్గింది. ఈ సారి బయో సైన్స్, గణితం పేపర్లు కొంచం టఫ్ గా వచ్చాయి. అలాగే, పరీక్ష మొదటి రోజూ మాతృ భాష తెలుగు కానీ విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. ఇక ఈ సారి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ మూలంగా కూడా కొంత మేరకు డిస్టర్బ్ అయ్యింది. ప్రైవేట్ స్కూల్స్ లలో కూడా ఈ సారి ఫలితాలు తగ్గినట్టు కనపడుతున్నది. అయినా, వన్ పర్సంటేజ్ తేడా పెద్ద సమస్యేమి కాదు. జూన్ 3 నుంచి అడ్వాన్స్డ సప్లిమెంటరీ పరీక్షలు ఉన్నందున బయో సైన్స్, గణితం సబ్జెక్టులు పోయిన విద్యార్థులపై కాన్సంట్రేషన్ చేయాలని ప్రధానోపాధ్యాయుకు సూచించాం. అడ్వాన్స్డ సప్లిమెంటరీ పరీక్షలో రిజల్ట్ 6 నుంచి 7 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని మేడ్చల్ జిల్లా విద్యా శాఖ అధికారిణి విజయ కుమారి తెలిపారు.

# మే డే సందర్భంగా నేడు కార్మికులకు సెలవు

- కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రావు వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30)ః మే డే సందర్భంగా నేడు( మే 1)న కార్మికులకు సెలవు ప్రకటించినట్లు కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రావు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో ఉన్న దుకాణాలు, సంస్థలు మరియు ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులకు మే 1వ తేదీన వేతనంతో కూడిన సెలవును మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మే 1న సెలవు ప్రకటిస్తూ కార్మిక శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# జోరుగా కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29)ః కుల్కచర్ల మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో మంగళవారం డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకొన్నారు. రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటేనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీ పథకాలు పక్కాగా అమలు చేసి నిరుపేద కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు అస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, సీనియర్ నాయకులు జలీల్, భరత్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో భాష్యం ప్రభంజనం

- పాఠశాల జోనల్ ఇంచార్జీ అంకమ రావు, ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ కుమారి




పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన భాష్యం విద్యార్థులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30)ః పీర్జాదిగూడ భాష్యం స్కూల్ పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతతో ప్రభంజనం సృష్టించింది. 2023–24 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. ఈ పలితాల్లో భాష్యం పీర్జాదిగూడ బ్రాంచ్ విద్యార్థులు పదకొండు మంది 10/10 జీపీఏ సాధించడమే గాకుండా పరీక్ష వ్రాసిన విధ్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల జోనల్ ఇంచార్జీ అంకమ రావు మాట్లాడుతూ తమ పాఠశాల ప్రతి ఏటా ఉత్తమ ఫలితాలతో విద్యలో సరికొత్త భాష్యం చెబుతూ విజయ డంకా మోగిస్తూ తమకు సాటెవరు. లేరని నిరూపిస్తోందన్నారు. 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులను ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ కుమారి మాట్లాడుతూ అద్భుత ఫలితాలు సొంతం చేసుకున్న విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలతో పాఠశాలకు మరింత కీర్తి లభించేలా కృషి చేస్తామన్నారు.

# మండుతున్న ఎండలకు తగలబడుతున్న తాటి చెట్లు



కీసర,మేజర్‌న్యూస్ః

కీసర మండల పరిధిలో ఉష్ణోగ్రత తీవ్రత ఎక్కువ కావడంతో ఏకంగా తాటి చెట్టు తగలబడుతున్నాయి. బోగారం గ్రామ పరిధిలో హోలీ మేరీ కళాశాల వద్ద ఉన్న తాటి చెట్లలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఉష్ణోగ్రత తీవ్రత ఎక్కువ కావడంతో ఎండిపోయి ఉన్న తాటి చెట్లలో మంటలు రావడంతో పక్కనే అన్న రైతులు అప్రమత్తమయ్యారు.

# పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన శ్రీ చైతన్య స్కూల్

- 10/10 సాధించిన ఆరుగురు విద్యార్థులు - గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యం - శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణప్రసాద్






ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30): తెలంగాణ రాష్ట్ర ఎస్ఎస్ సీ బోర్డు మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎస్ఎస్ సీ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణప్రసాద్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో విడుదలైన పదవ తరగతి ఫలితాలలో ఆరుగురు విద్యార్థులు వరకాల శ్రీనిధి, అర్చన సంశ్రీత, సైతాన్ ఝాన్సీ, పగడాల సంఘమిత్ర, ఆంబొత్ బన్నీ, అర్చన శశాంక్ లు 10 / 10 జీపీఏ సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చారు. 9.8 జీపీఏ ముగ్గురు విద్యార్థులు, 9.7 జీపీఏ ఏడుగురు, 9.5 జీపీఏ ఏడుగురు, 9.3 జీపీఏ నలుగురు, 9.2 జీపీఏ ఆరుగురు, 9.0 జీపీఏ ముగ్గురు విద్యార్థులు జీపీఏలు సాధించి ప్రభంజనం సృష్టించారు. వీరంతా రాష్ట్ర స్థాయిలో కార్పొరేట్ స్కూల్ విద్యార్థులతో పోటీపడి ఉత్తమ ఫలితాలు సాధించారని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ ప్రసాద్ పేర్కొన్నారు. అధ్యాపకులు అందించిన బోధనే తమ స్కూల్ విద్యార్థులకు మెరుగైన ఫలితాలను తెచ్చిపెట్టిందని చెప్పారు. ఎస్ఎస్ సీ విద్యలో తమ స్కూల్ విద్యార్థులు ఆరు మంది విద్యార్థులు 10 / 10 జీపీఏ ప్రతిభ కనబరచడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా తమ స్కూల్ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను స్కూల్ యాజమాన్యం అభినందించారు. విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో విద్యాబోధన చేస్తున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును చక్కదిద్దాలనే లక్ష్యంతో తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామని చెప్పారు. క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం ద్వారానే జీవితంలో విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదివితే అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చునని తెలిపారు. అనంతరం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను శాలువాలతో సన్మానించారు. విద్యార్థులను అభినందించిన వారిలో శ్రీ చైతన్య స్కూల్ అధ్యాపక బృందం ఏజీఎం ఖాసింఅలీ, అకాడమిక్ కో ఆర్డినేటర్ రమేష్, అకాడమిక్ డీన్ రాకేష్, సీ – బ్యాచ్ ఇంఛార్జి శ్రీనివాస్, టెన్త్ క్లాస్ ఇంఛార్జి అహ్మద్, శ్రావణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే మోసపోతాం

-ఉద్దెర హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ -ఊరెళ్ల, మొండివాగులో కారు జోరు ప్రచారం -బీఆర్ఎస్ నాయకులు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 30) :కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మితే మోసపోతామని మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు శేరి శివారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తరపున మండల పరిధిలోని ఊరెళ్ల, మొండివాగు గ్రామాల్లో ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణలో అభివృద్ధి అంటే కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఆరు గ్యారంటిలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఉద్దెర హామీలు ఇచ్చిన కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోయారన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లను మరోసారి నమ్మితే ఐదేళ్లు గోసపడుతామన్నారు. 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలలకే చేతులు ఎత్తేసిందని విమర్శించారు. కేసీఆర్ గత పదేళ్ల పాలనలో సాగునీరు, 24గంటల కరెంట్ సకాలంలో రైతుబంధు, పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేశారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తే ఢిల్లీలో కొట్లాడి తెలంగాణను అభివృద్ధి చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో ఊరెళ్ల మాజీ సర్పంచ్ ఊరడి నర్సింలు, ఉద్యమకారుడు చందు, డైరెక్టర్లు బూర్ల మహేశ్, చాకలి కృష్ణ, నాయకులు మాధవ్‌గౌడ్, మాణిక్యరెడ్డి, కాసిరె వెంకటేశ్, రాములు, మద్దెల చింటూ, రాంప్రసాద్, ఎల్లయ్య, నర్సింహ్మారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విఠలయ్య, మండల యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## రైతులు వరిధాన్యాన్ని నిబంధనలు పాటించి కొనుగోలు కేంద్రానికి తేవాలి : డిఆర్‌డిఓ శ్రీలత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 30): యాసంగి సీజన్‌లో వరిధాన్యం పండించిన రైతులు ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యాన్ని ఆరబెట్టి, తేమ, తాలు లేకుండ కొనుగోలు కేంద్రానికి తెచ్చి మద్దతు ధర పొందాలని రంగారెడ్డి జిల్లా డిఆర్‌డిఓ శ్రీలత సూచించారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏ గ్రేడు రకం ధాన్యానికి క్వింటాలు 2203 రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి 2183 రూపాయల మద్ధతు ధర చెల్లించడం జరుగు తుందని ఆమె పేర్కొన్నారు. మాడ్గుల మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ఏపిడి సుభాషిణి, ఏపిడి సక్రియా నాయక్, ఇంచార్జ్ ఎం.పి.డి.ఓ సరస్వతి, ఏపియం నర్సింహ్మ , ఏపిఓ నర్సింగ్, సిసిలు, సిబ్బందితో కలిసి డిఆర్‌డిఓ శ్రీలత సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు విక్రయానికి తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ధాన్యం విక్రయానికి తెచ్చే రైతులు తమ వెంట పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ తో పాటు ఆధార్ కార్డు , బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు రాములు, శ్రీశైలం, యాదయ్య , పోచయ్య, వివోఏలు వెంకటమ్మ, నర్మదా వరలక్ష్మి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 30): పదవ తరగతి ఫలితాలలో నేదునూరు మోడల్ స్కూల్‌లో చదివిన పొలమోని 10 జీపీఏ, ఇంద్రకంటి రక్షిత 9.5, గంగుల విద్య 9.3, గంగులు గీతిక 9.8 జీపీఏ, ఎండి ముదస్సిర్‌బేగ్ 9.2 జీపీఏలతో ఉత్తమ ప్రతిభ కనభర్చిన విద్యార్థులను మంగళవారం వైస్‌ఎంపీపీ గంగులు శమంత ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి.అఫ్జల్ బేగ్, గ్రామ శాఖ అధ్యక్షులు బొర్ర సురేష్ , నాయకులు కలిసి విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో వరికుప్పల బాబు, ఎండి సర్వర్, గంగుల వెంకట్‌రెడ్డి, ఇంద్రకంటి శివరాజా, పోలమోని నగేష్‌లు పాల్గొన్నారు.

## 10 జీపీఏ సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థులు

★కందుకూరులో **88.2** శాతం ఉత్తీర్ణత



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 30): పదవ తరగతి ఫలితాలలో కందుకూరు మోడల్ స్కూల్ విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. మండలంలో 11 ప్రభుత్వ పాఠశాలలు, 1 కస్తూర్బా పాఠశాల, 1 తెలంగాణ మోడల్ స్కూల్, 2 ఎంజేపీటీబీసీ, 1 సాంఘీక సంక్షేమ పాఠశాల, 1 గిరిజన సంక్షేమ పాఠశాల, 4 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని ఎంఈవో మనోహర్ తెలిపారు. 994 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 877 మంది 88.2 శాతం ఉతీర్ణత సాధించారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత శాతంలో ముందున్నారని తెలిపారు. నేదునూరు మోడల్ స్కూల్ విద్యార్థులలో 93 శాతం ఉత్తీర్ణత సాధించారు.10 జీపీఏ సాధించిన పోలమోని ప్రణవి, కె.కీర్తనలను ఎంఈవో మనోహర్, ప్రిన్సిపల్ శ్రీధర్‌లు అభినందించారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

★కడ్తాల్ మండలం మక్తమాధారం శివారులో సంఘటన



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 30): కడ్తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మక్తమాధారం శివారులో బట్టర్ ఫ్లయ్ సిటీ వెంచర్‌లో గుర్తు తెలియని వ్యక్తి హత్యకు గురయ్యాడు. సుమారు 40–45 ఏళ్ల వయస్సు గల వ్యక్తిని గుర్తు తెలియని దుండగులు హత్య చేసి పెట్రోల్ పోసి కాల్చినట్లు మంగళవారం ఉదయం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి, కడ్తాల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్‌లు పోలీసు సిబ్బంది, క్లూస్ టీమ్‌తో సంఘటనా స్థలానికి చేరుకొన మృత దేహాన్ని పరిశీలించి హత్య జరిగిన పరిసరాలను పరిశీలించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి రాజు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శివప్రసాద్ తెలిపారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన బీజేఎంసీ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి : కార్పొరేటర్ బుర్ర సాగర్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 30) : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని కార్పోరేషన్ కార్పొరేటర్ బుర్ర సాగర్‌గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ఎన్నికల అధి కారులకు ఆయన కమిషనర్‌పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ కమిషనర్ ఇష్టారీతిగా వ్యవహ రిస్తున్నారని అన్నారు. అభివృద్ధి కార్య క్రమాలపై కార్పోరేషన్ కార్యా లయంలోని మేయర్ ఛాంబర్‌లో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు సమావేశాన్ని నిర్వహించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు దారి తీస్తుందన్నారు. ఈ మేరకు సహ కరించిన కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు మార్చి 27 వ తేదీన వచ్చిన వార్త కథనాలను అధికారులకు సమర్పించినట్లు వివరించారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్‌రాహుల్ శర్మ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 30)ః గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జూలై మాసంలో నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీలు, రీజినల్ కోఆర్డినేటర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించే నేపథ్యంలో చేపట్టాల్సిన విధి విధానాలను అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్, రెవెన్యూ అధికారులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించేందుకు 6500 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా సామర్థ్యం 17 పరీక్ష కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. వికారాబాద్ లో 9, తాండూర్ లో 5, పరిగిలో 3 కేంద్రాలలో పరీక్షల నిర్వహణకు అన్ని వసతులతో సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టిఎస్ పిఎస్సి చైర్మన్ సూచనల మేరకు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలతో పాటు ప్రహరీ గోడ, విద్యుత్తు, టాయిలెట్స్, త్రాగునీరు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయంలో పూర్తి పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష నిర్వహణ చేపట్టాలని సూచించారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అమరేందర్ కృష్ణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశంలు ఉన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్

# పదో తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్వీట్లు తినిపిస్తున్న ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30): పదో తరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్ తెలిపారు. పాఠశాలకు చెందిన అభిషేక్ 9.0, రాకేశ్ 8.5, ఫారానత్ 8.2, శివరాం 8.2, రాజు 8.0, రామ్‌చరణ్ 7.8 జీపీఏ మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్వీట్లు తినిపించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలపై శ్రద్ధ వహించాలి

## జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 30)ః పిల్లలకు ఆరోగ్యం, పరిశుభ్రత, కుటుంబంతో పాటు మానసిక,శారీరక ఎదుగుదలపై శ్రద్ధ వహించాలని జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలో బాలల సంరక్షణ గృహాలోని పిల్లల స్థితి గతులపై బాలల సంరక్షణ గృహాల నిర్వహకులతో మంగళవారం కలెక్టరేటులోని జిల్లా సంక్షేమ అధికారి ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పిల్లలకు ప్రేమను రాగాలు చాలా అవసరమని, పిల్లలను ఇంటికి పంపిన తర్వాత వారి క్షేమ సమాచారాలు తెలుసుకోవాలన్నారు. సంరక్షణ గృహాలలో ఉన్నప్పుడు వారి యొక్క వ్యక్తిగ ఆరోగ్యం, పరిశుభ్రత అభిరుచి, వ్యక్తిగత అభివృద్ధిపై ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు. బాలికలకు పౌష్టికాహారం అందించాలని, ప్రతి ఒక్క సంరక్షణ గృహంలో పిల్లల ఆహార పట్టిక తప్పక ఉండేలా చూసుకోవాలన్నారు. పిల్లలు ఆటపాటలు ఆడుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. సంరక్షణ గృహాలలోని సంబంధించి సమస్యలు ఏమైనా ఉంటే జిల్లాలోని బాల పరిరక్షణ విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో సిడబ్ల్యూసి చైర్ పర్సన్ వెంకటేష్ మాట్లాడుతూ.. జిల్లాలోని బాలల సంరక్షణ గృహాలు, పనితీరు, కనీస వసతుల కల్పన కలిగి ఉండాలన్నారు. ఆరోగ్య పరిశుభ్రత తో పాటు వేసవి కాలంలో పిల్లలకు ఆటపాటలకు సంబంధించిన ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు. ఇంటికి పంపే పిల్లల విషయంలో జాగ్రత్తగా చూసి పంపాలని అన్నారు. సమావేశానికి హాజరైన హోం నిర్వాహకులు మేనేజర్లు వారి కేంద్రాల పనితీరు పిల్లల ఆరోగ్య విద్య పరిస్థితులపై వివరించారు. సమావేశంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు ప్రకాష్, సంగమేశ్వర్ , బాలల పరిరక్షణ విభాగం అధికారులు శ్రీకాంత్, ఆంజనేయులు, సంరక్షణ గృహాల మేనేజర్లు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మైనారిటీ గురుకుల విద్యార్థుల ప్రతిభ



పది పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ మహబూబ్‌పాష

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని చిలుముల్‌మైలారంలో గల మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ మహబూబ్‌పాష తెలిపారు. పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 27 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అందులో ముబీన్ ఖురేషి, మనోజ్ పవర్‌లు 9.0 జీపీఏ మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ మహబూబ్‌పాష అభినందించారు.

# విజయరత్న విద్యార్థుల విజయకేతనం

## పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విజయరత్న



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతున్న విజయ రత్న యాజమాన్యం

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30)ః పదవ తరగతి 2024 గాను ఫలితాలలో విజయరత్న పాఠశాల విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు.మంగళవారం వెలువడిన 10వ తరగతి ఫలితాలలో విజయరత్న పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి 45 మంది 10/10 జి పి ఏ సాధించగా 30 మంది విద్యార్థులు 9.8 జి పి ఏ,23 మంది 9.7 జి పి ఏ, 7 మంది 9.5 జిపిఏ సాధించి ఉప్పల్, ఘట్కేసర్ పరిధిలో శిఖరాగ్రాన నిలిచి విజయకేతనం ఎగురవేశారు. పాఠశాలలో మొత్తానికి 161 మంది విద్యార్థులు సిజిపిఏ9 పైగా సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థుల కఠోర శ్రమ, తల్లిదండ్రుల తోడ్పాటు మరియు టీచర్స్ యొక్క నిబద్ధత ఈ విజయానికి మూల కారణం అని తెలిపారు. విద్యా ప్రణాళికలో నూతన మార్పులు జరిగినా, ప్రశ్నాపత్రాల సరళి విధానం లో మార్పులు వచ్చినా వాటిని అధిగమించి ఒక నిర్దిష్ట ప్రణాళికతో ఎప్పటికప్పుడు అకాడమిక్ షెడ్యూల్స్ మార్చుకుంటూ ఉత్తమ ఫలితాలను రాబట్టడంలో అగ్రగామిగా నిలిచామని తెలిపారు. విద్యార్థుల క్రమశిక్షణ వారి సాధనే విజయాలకు నాంది అని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం కె.విజయసేనారెడ్డి, యం.నరేంద్రనాథ్, యం.నరసింహారావు, కె.శ్రీనివాస్ రెడ్డి అభినందించి, సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం తరపున ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్ రెడ్డి విద్యార్థుల,తల్లిదండ్రుల మరియు పాఠశాల సిబ్బంది పాత్రను కొనియాడారు.

# పీర్జాదిగూడలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

- ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ ముందంజ
- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30)ః పీర్జాదిగూడలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి కి మద్దతుగా పీర్జాదిగూడ పలు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం జోరుగా కొనసాగించారు. కార్పొరేషన్ పరిధిలోని 10, 11, 12, 13, 21, 22 డివిజన్లలో మంగళవారం ఆ పార్టీ నగర అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి నుంచి పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ హస్తం హవా కొనసాగితే రాష్ట్రంలో మరింత అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అమర్ సింగ్, బచ్చ రాజు, భీంరెడ్డి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, దర్గ దయాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, జంగా చారి, ఐలేష్ యాదవ్, రంజిత్ రెడ్డి, భాస్కర్, రాజరాజు, కవిడె కుమార్, వేణుగోపాల్ రెడ్డి, బండి శ్రీరాములు గౌడ్, సుదర్శన్ రెడ్డి, ప్రదీప్, మహేష్ చారి, సోమయ్య, రంగన్న గౌడ్, చింతలు, చర్సింహా రెడ్డి, సక్రు నాయక్, కపిల్, పార్టీ మహిళ విభాగం అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, నాయకురాళ్ళు, ఎన్ఎన్కె దుర్గ, అరుణ, దివ్య తదితరులు పాల్గొన్నారు.



# కొండవిశ్వేశ్వర్‌రెడ్డి గెలుపుకు కృషిచేయండి

## ముఖ్యఅథితులు విశ్వజిత్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న విశ్వజిత్

మర్పల్లి మేజర్‌న్యూస్ (ఏప్రిల్30)

భారతీయ జనతాపార్టీ చేవెళ్ళ పార్లమెంట్‌అభ్యర్థి కే.విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపుకు కార్యకర్తలు సైనికుల్లా కృషిచేసి గెలిపించాలనీముఖ్యఅథితి విశ్వజిత్‌రెడ్డి పేర్కొన్నారు.మర్పల్లి మండలంలోని కొటమర్పల్లి గ్రామంలో మంగళవారం బూత్‌కమిటి అధ్యక్షులుమీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో విశ్వజిత్‌రెడ్డి ,మండల పార్టీఅధ్యక్షులు రామేశ్వర్‌రెడ్డి,జిల్లా కార్యదర్శీ మల్లేశ్‌యాదవ్‌లు మాట్లాడుతేహిందు దేవంలో హిందు అభ్యర్థి అయిన కొండను గెలిపించు కోవాలనీ వారు సూచించారు.కాంగ్రెస్ లేని పోని అబద్ధా మాటలు ఆడుతూ బిజేపిని బద్నాం చేస్తుందనీ ఆ మాటలను ఎవ్వరు నమ్మరనీ వారు అన్నారు.ముచ్చటగా మూడోసారి మోది ప్రభుత్వం దేశంలో ఉంటుందనీ బాజాపా చేవేళ్ళ అభ్యర్థి కొండ గెలవడం ఖాయమనీ కేంరలో మంత్రీపదవి రావడం ఖాయమనీ వారు జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలోఅసెంబ్లీ కన్వీనర్ శ్రీదర్ రెడ్డి కార్యదర్శీలక్ష్మన్ శ్రీదర్ రెడ్డి, రాజేశ్, యువ అధ్యక్షుడు మదూకర్‌ప్రీకాంత్,శ్రీశైలం,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులు

# ఓటు హక్కు పోస్టల్ బ్యాలట్ ద్వార వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 30)ః ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులందరూ వారు తప్పనిసరిగా తమ ఓటు హక్కుపోస్టల్ బ్యాలట్ ద్వార వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. మంగళ వారము కలెక్టరేట్‌లో సమావేశము హాలు నందు ఓటరు స్పెసిలిటేషణ్ సెంటర్ ఏర్పాటు, జిల్లాలో ఎన్నికల విదులలో పాల్గొనే ఉద్యోగులందరూ పోస్టల బ్యాలట్ ద్వార తమ ఓటు ను వినియోగించుకోవాలని, పోస్టల బ్యాలట్ పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. అందుకోసం ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరిగిందని, మీకు ఓటు హక్కు ఉన్న నియోజకవర్గం సంబంధించిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా మీరు ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరిగిందని, అసెంబ్లీ సెగ్మెంట్ వారిగా ఎన్నికల విదులలో ఉన్న వారికీ పోస్టల బ్యాలట్ ఇస్తారు. ఎంప్లాయ్ ఐ డి చూసుకొని, పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ఫారం-12 ఆ ద్వారా వివరాలు ఇవ్వాలని, ఎన్నికల విదుల సర్టిఫికేట్ ఇవ్వాలని, ఫారం 12 ప్రకారం పోస్టల్ బ్యాలట్ ప్రిపరేషన్ జరుగుతుందని అన్నారు. పోస్టల బ్యాలట్ ద్వార ఓటు వేసిన తర్వాత 13-బి కవర్ లో పెట్టి సీల్ చేయాలనీ, కవర్ సీలు చేసే విషయంలో అజాగ్రత గా ఉండవద్దని , పోస్టల బ్యాలట్ ను వదలి పెట్టి బయటకు వెళ్ళవద్దని, రికార్డ్ లో ఒక్క ఓటు కూడా తేడా రాకుడదని, రిజిస్టర్లు ప్రాపర్ గా నిర్వహించాలని తప్పులు లేని ఓటరు స్పెషాలిటీ సెంటర్‌లు ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశం లో ట్రిని కలెక్టర్ ఉమా హారతి, కార్మిక శాఖఅసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస రావు, మాస్టర్ ట్రైనర్ వీరకాంతం సంబంధిత అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపును ఆపేది ఎవరు

- ప్రభుత్వ పథకాలే పథకాలే గెలిపిస్తాయి
- పంద్రాగస్టులోపు 2 లక్షల రుణమాఫీ
- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 30)ః కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలే చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపిస్తాయని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నిజాంపేట్ మేడిపల్లి కంకల్ మేడిపల్లి కలాన్ మిట్ట కంకల్ కడుమూర్ బార్లపల్లి రేగడి మామిడిపల్లి చేన్గోముల్ పెద్ద అమ్మెంతాల్ రాకంచెర్ల తిరుమలపూర్ తదితర గ్రామాలలో ఎంపీ అభ్యర్థికి మద్దతుగా స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. పెద్దమ్మ తల్లి సాక్షిగా పంద్రాగస్టు లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు అందేలా చూడాలని కార్యకర్తలకు సూచించారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇల్లు ఇస్తామని తెలిపారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గెలుపుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. మోడీ దేవుళ్లను గుళ్లను నమ్ముకుంటే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్ముకుందని



చురకలు అంటించారు. యువతను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, రఘునాథ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, డిసిసి ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు షకీల్, బాదం శ్రీనివాస్, శ్రీనివాస్ గుప్తా, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, శ్యాం కుమార్, అష్టల్ కృష్ణ, ఎంపిటిసి ఆరిఫ్ ఖాన్, కృష్ణ, యువ నాయకులు వీరేశం, సురేందర్, నరేష్, సుభాష్ బనీదయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, సమయస్ఫూర్తితో ఎన్నికల విధులు నిర్వహించాలి

- అక్రమ డబ్బు రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలి
- మల్టీ జోన్-2 ఐజిపి సుధీర్ బాబు
- లివికారాబాద్ టౌన్ పిఎస్‌ను సందర్శించిన ఐజి సుధీర్ బాబు



వికారాబాద్ ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30): జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుగుటకు ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో, సమయస్ఫూర్తి తో పని చేయాలని మల్టీజోన్-2 ఐ జి పి సుధీర్ బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ,వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పూల బోకె అందించి ఐజి కి స్వాగతం పలికారు. అనంతరం ఐజిపి జిల్లా ఎస్పీతో జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగే విధంగా తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన నియమ నిబంధనలపైన చర్చించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా ప్రతి ఒక్కరు క్రమశిక్షణ తో, సమయస్ఫూర్తితో పనిచేయాలని, అక్రమ మద్యం, అక్రమ డబ్బు రవాణా పైన ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా జిల్లాలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణం లో స్వేచ్ఛగా వేసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని, ఓటర్లకు ఎవరు కూడా ప్రలోభాలకు గురి చేయకుండా చూడాలని అన్నారు. జిల్లాలో ఉన్న రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ పైన నిఘా పెట్టాలని, చెక్ పోస్టులు లలో తనిఖీలు మరింతగా పటిష్ఠం చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమలో వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు,ఇతర అధి కారు లు, ని బ్బం ది తదితరులు పాల్గొన్నారు.



# పదిలో కీసర అరుంధతి పాఠశాల ప్రావీణ్యం



విద్యార్థి డి.దీక్షిత

కీసర,మేజర్‌న్యూస్ఃకీసర అరంధతి పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించింది. పదవ తరగతి విద్యార్థులు 17మంది ఉండగా అందరు 9.పైగానే గ్రేడ్‌ను పొందారు. విద్యార్థి డి.దీక్షిత 9.3 రాగా ఎన్.తన్వీర్‌కి 9.2 గ్రేడ్‌లో నిలిచారు. ఈమేరకు పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ఈ.దశరథ, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.



విద్యార్థి ఎన్.తన్వీర్

# ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు







మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30)ః తెలంగాణ పదవతరగతి పరీక్షల రిజల్ట్స్ రావడంతో మణికొండ మున్సిపల్‌లోని గవర్నమెంట్ జిల్లా పరిషత్ పాఠ శాలలోని 204 విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 176 మంది ఉత్తీర్ణులు అయ్యారని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వీఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు తరపున శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రే డ్ పాయింట్లు 10 కి 10 సాధించిన కుశ్వంత్, 9.8 సాధిందిన భార్గవి, మిర్యామి అలాగే 10కి 9 సాధించిన 17 మంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ మున్ముందు చదువుకోవడానికి ఏ రమైన సహాయం కావాలన్న ట్రస్టు తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు.

## పదేళ్ళు పాలించిన నియంత బీజేపీ పార్టీని గద్దె దించాలి

- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 30): దేశాన్ని పదేళ్ళుగా కేంద్రంలో ఉన్న నియంత బీజేపీ పార్టీని గద్దె దించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. చేవేళ్ళ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా మంగళ వారం మండలంలోని కొలనుగూడ,, సాయిరెడ్డి గ్రామాలలో రాణప్రతాప్‌రెడ్డి, గ్రామ అధ్యక్షులు బండవేణుగాపాల్, బండ రాజు, కాంగ్రె స్ నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో దోపిడి చేసిన బీఆర్‌ఎస్ పార్టీని చిత్తుగా ఓడించినట్లుగానే దేశంలో పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని అన్నారు. రానున్న ఎన్నికలు దేశభవిష్యత్‌ను నిర్ణయించనున్న నేపథ్యంలో నియంతృత్వ బీజేపీ దుష్టపాలనను గద్దె దించి దేశ సమూక్యతను కాపాడలన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని రక్షించే దిశగా ప్రజలను చైతన్య వంతులను చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తల సమన్వయంతో తెలంగాణ ఎన్నికల్లో పోరాట స్ఫూర్తితో ప్రజల వద్దవెళ్ళి కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణ రామ్‌భూపాల్ రెడ్డి, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, ఉండేల బాబురావు, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, కళ్ళెం సాదానంద్ గౌడ్, కంబాల విష్ణువర్ధన్‌రెడ్డి, బత్తుల శ్రీనివాస్‌రెడ్డి, ఏకుల మహేందర్, పోతురాజ్ మహేష్,మంద సాయిలు,బండ కృష్ణయ్య, ఎండి నజీర్, శేఖర్, మల్లేష్, మారేష్, ఆదర్ల జంగయ్య, బి.మహేష్, మాదారం శ్రీనివాస్, రాకేష్, బన్నీ, మధు, నర్సింహ, ఆదర్ల మహేష్, వేల్పుల మల్లేష్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో

## కాంగ్రెస్ పార్టీ గెలువు ఖాయం



శంకర్ పల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 30.....చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలువు ఖాయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి కోసం మంగళవారం ఎల్వర్తి, కొజ్జ గూడ, శంకర్ పల్లి మున్సిపల్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారెంటీల గురించి వివరించారు. రాష్ట్రంలో నియంత పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేర్చి తీరుతారని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ప్రకాష్, నాయకులు అశోక్ కుమార్,మోహన్ రెడ్డి, శేరీ అనంతరెడ్డి, ఎజాస్, నసీరుద్దీన్, మహబూబ్ , ప్రశాంత్, శ్రీధర్, శ్రీశైలం, చంద్రమౌళి, రామకృష్ణారెడ్డి, మోహన్, ప్రసాద్ రెడ్డి, రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

● బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కే.వివేకానంద రెడ్డి
● ధారూర్ మండలంలో జోరుగా బిజెపికి ఎన్నికల ప్రచారం





ధారూర్, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 30)ః భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి అన్నారు. మంగళవారం ధారూర్ మండల పరిధిలోని తరిగోపుల, నాగసాన్ పల్లి గ్రామాలలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని ప్రతి గడపకు వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోడీ పేదలవైపు పేదల కోసం పనిచేస్తాడని కరోనా సమయంలో ఉచిత బియ్యం ఇస్తూ దాన్ని ఇప్పటివరకు అలాగే కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆడపిల్లల మనోభావాలు దెబ్బ తినకుండా వారి కోసం బాత్రూంలను నిర్మించారనీ ఆయన అన్నారు. దేశ అభివృద్ధి ద్యేయంగా 24 గంటలు దేశం కోసం పనిచేసే ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ అని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు చూసేలా భారతదేశాన్ని అభివృద్ధి చేస్తున్నారనీ పేర్కొన్నారు. భారతదేశన్ని ప్రపంచ దేశాలలో మొట్టమొదటి స్థానంలో నిలబెట్టాలని పట్టుదలతో పని చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. ఆడపిల్లల కన్నీళ్లు కన్నీటిని చూసి వారికి ఉచితంగా ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారనీ తెలిపారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి వారిని నరేంద్ర మోడీ గారికి కానుకగా పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాండుగౌడ్, అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు రమేష్, మండల నాయకుడు రాఘవేందర్, అనిల్, కృష్ణ సాయి, విశ్వనాథం, నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

● కోటపల్లి మండలంలో ఇంటింటి ప్రచారంలో ఎంపీ అభ్యర్థి తనయుడు సిద్ధార్థ రెడ్డి ● కోటపల్లి మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్



కంకణాలపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ అభ్యర్థి తనయుడు సిద్ధార్థ రెడ్డి, నర్సింగ్ నాయక్

కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30)ః పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ అనే కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి తనయుడు సిద్ధార్థ రెడ్డి హాజరయ్యారు. మంగళవారం కోటపల్లి మండలం కంకణాల పల్లి, మల్కేట్పల్లి తండా లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కంకణాలపల్లి గ్రామం నుండి అత్యధిక మెజారిటీని ఇచమన్నారు. అందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం మర్యాదపూర్వకంగా కలిసి అడగగానే మా గ్రామానికి సిసి రోడ్లకు నిధులు అందించాలని దాంతో మా గ్రామంలోని కాలనీ అంతా అందంగా మారింది అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఏ విధంగా గ్రామం, తండా నుండి మెజారిటీని ఇచ్చామో అంతకు మించి త్వరలో జరిగే చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి కూడా భారీ మెజారిటీని ఇస్తామని అన్నారు. అనంతరం సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ... గతంలో ఎంపీగా ఉన్న రంజిత్ రెడ్డి ఎన్నో అభివృద్ధి పనులకు నిధులను తెచ్చారని, ఇంక ముందు కూడా మా డాడీ ని భారీ మెజారిటీతో గెలిపిస్తే ఈ ప్రాంతానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాము నాయక్,రమేష్ నాయక్, రాజేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం కాయం

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి



వికారాబాద్, మేజర్న్యూస్ (ఎప్రిల్ 30)ః వికారాబాద్ మున్సిపల్ లో వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మన నాయకుడు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వికారాబాద్ మున్సిపల్ లో వార్డు నెంబర్ 04(శివారెడ్డి పేట్ ) వార్డు నెంబర్ 05(కొత్రే పల్లి)లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గత పార్లమెంట్ ఎన్నికల్లో వికారాబాద్ నుండి దాదాపు 23 వేలు మెజారిటీ ఇచ్చామనీ ఈసారి 50 వేలు మెజారిటీ ఇస్తామని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ లాంటి డైనమిక్ లీడర్ ఆధ్వర్యంలో పని చేయడం సంతోషంగా ఉందన్నారు. అదేవిదంగా ప్రజల్లో మమేకమై, పేదల పాలిట పెన్నిధి గా నిలిచినా గడ్డం. రంజిత్ రెడ్డికి ప్రజల్లో మంచి అభిమానం ఉందని వారు భారీ మెజారిటీతో గెలవడం కాయం అని దీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చైతన్య హై స్కూల్ విజయ డంకా

హర్షం వ్యక్తం చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సామ అశోక్ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30)ః

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పీర్జాదిగూడ శ్రీ చైతన్య హై స్కూల్ విజయ డంకా మోగించింది. పదవ తరగతి విద్యార్థులు 19 మంది 10/10 జీపీఏ సాధించి పాఠశాల పేరును అగ్రస్థానంలో నిలువడమే గాకుండా 30 మంది 9.8 జీపీఏ, 16 మంది 9.5 జీపీఏ సాదించారు. పాఠశాల మొత్తం 125 మంది విద్యార్థులలో మిగతా వారు 9.0 జీపీఏ సాధించి ఉత్తీర్ణులవడం పట్ల ప్రధానోపాధ్యాయుడు సామ అశోక్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తమ పాఠశాల వంద శాతం ఉత్తీర్ణతతో విజయబావుటా ఎగరేయడం సంతృప్తినిచ్చిందన్నారు. ఈ సందర్భంగా విధ్యార్ధులను ఆయన అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విధ్యార్ధుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాల్వో ఎక్స్‌పోజీవ్స్‌లో భారీ పేలుడు

● ఒక్కరు మృతి పలువురికి తీవ్ర గాయాలు ● కంపెనీలోకి నో ఎంట్రీ.... కేసు నమోదు చేసిన కీసర పోలీసులు

కీసర, మేజర్న్యూస్ః కీసర మండలం అంకిరెడ్డిపల్లి సాల్వో ఎక్స్‌ప్లోజీవ్స్ కంపెనీలో భారీ పేలుడు జరిగింది. పేలుడు ప్రమాదంలో అందులో పనిచేస్తున్న ఓ కార్మికుడు అక్కడికక్కడే మృతిచెందగా అందులోకి పలువురికి తీవ్రగాయాలైన్నాయి. ఉమ్మడి రంగారెడ్డి, నల్గొండ జిల్లాల సరిహద్దులో ఉన్న ఈ సాల్వో ఎక్స్‌ప్లోజీవ్స్ కంపెనీలో మైనింగ్‌కు సంబందించి కెమికల్స్, జిలెటిన్ స్టిక్స్ తయ్యారి జరుగుతుంది. వందల ఎకరాల్లో ఉన్న ఈ కంపెనిల్లోకి బయటివారికి ఎవ్వరికైన నో ఎంట్రి అనే చెప్పుకోవాలి. జరిగిన ఈ ప్రమాదంకు సంబంధించి కీసర సిఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం...అంకిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సాల్వో ఎక్స్‌ప్లోజివ్ కంపెని పరిసరాల్లోని ఓ భవనంలో సోమవారం మధ్యాహ్నం ప్రమాదవశత్తు బ్లాస్టింట్ జరిగింది. రెండు అంతస్తులు కలిగిన ఆ భవనంలో స్టెప్నీ యాసిడ్ (కెమికల్ రియాక్టర్) అనే పదార్ధంకు ఓ మాదిరి టెంపరేచర్‌లో నిలువచేసి ఉంచుతారు. ఆ భవనంకు ఒక్కరు ఇంచార్జ్‌గా వ్యవహరిస్తుంటారు. కాగా సోను కుమార్ (23) బిహర్ ప్రాంతంకు చెందిన వాడు గదిలో ఉన్న సమయంలో టెంపరేచర్‌లో మార్పులు రావడంతో ఒక్కసారిగా భవనం పూర్తిస్థాయిలో పేలిపోయి కుప్పకూలిపోయింది. అందులో విధులు నిర్వహిస్తున్న ఆ యువకుడు సైతం కనీస అనవాళ్లు లభించని స్థాయిలో మృతిచెందాడు. ఈమేరకు సిఐ క్లూస్ టీంను సంఘటన స్థలానికి రపించి కుషాయిగూడ ఎసీపి మహేశ్ అద్వర్యంలో పరిశీలించి కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కోనసాగిస్తున్నారు.

## పది పరీక్షలలో అమ్మాయిలదేపై చేయి

నవాబు పేట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30): మంగళవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో అమ్మాయిలేపై చేయి సాధించారు. నవాబు పేట్ మండల పరిధిలో 12 పాఠశాలల్లో మొత్తం292 మంది విద్యార్థులు పరీక్షల కు హాజరు కాగా ఇందులో 154 మంది విద్యార్థులు పాసయ్యారు.160 మంది బాలురకుగాను 68 మంది పాసవగా, 132 బాలికలకు గాను 86 మంది అమ్మాయిలు పాసయ్యారు. మొత్తం మండల్ యావరేజ్ 52.74% అబ్బాయిలు పాయింట్ ఫైవ్ జీరో అమ్మాయిలు 52 .74 పర్సంటేజ్ ఉత్తీర్ణత సాధించారు.

## నేడు తాండూరుకు బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్, కొండా రాక

● భారీ ర్యాలీ, బహిరంగ సభ
● బీజేపీ నేత రమేష్ కుమార్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30)ః తాండూరు పట్టణానికి నేడు బుధవారం నాడు గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ రానున్నారు. ఆయన తో పాటు చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు హాజరు కానున్నారు. నేడు తాండూరు లో భారీ ర్యాలీ నిర్వహించి సాయంత్రం నాలుగు గంటల కు ఇందిరా చౌక్ లో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఎన్నడు లేని విధంగా ర్యాలీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు బీజేపీ పార్టీ రాష్ట కార్య వర్గ సభ్యులు ఉప్ప రి రమేష్ కుమార్ తెలిపారు. ఈ ర్యాలీ బహిరంగ సభకు తాండూరు టౌన్ తో పాటు సెగ్మెంట్ లోని వివిధ మండలాల కు చెందిన పార్టీశ్రేణులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నట్లు రమేష్ కుమార్ తెలిపారు. ఎంపీ ఎన్నికల ప్రచారాన్ని బీజేపీ పార్టీ జోరుగా నిర్వహిస్తుందని ఆయన అన్నారు. తాండూరు టౌన్ తో పాటు అన్నీ గ్రామాల్లో ఇంటింటికీ తిరగడంతో పాటు వివిధ దపల్లో ప్రచారాన్ని చేయడం జరిగింతని అన్నారు. ప్రజల్లో బీజేపీ పార్టీ కి మంచి ఆదరణ ఉన్నదని ఆయన అన్నారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాలతో పాటు చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని గెలుపు ఒకే మెజార్టీ కోసమే కృషి అని అన్నారు హమలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ను తమ ఉనికి కోసం పోటీలో ఉన్న బి అర్ ఎస్ పార్టీ నీ ప్రజలు నమ్మడం లేదు అని రమేష్ కుమార్ తెలిపారు. ఈ ర్యాలీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి అని రమేష్ కుమార్ కోరారు.

## అంత్యక్రీయలకు ఆర్ధిక సహాయం



కీసర,మేజర్న్యూస్ఃకీసర గ్రామానికి చెందిన యువకుడి అంత్యక్రియల కు మాజి ఎంపిటిసి బెలిదె రమేశ్‌గుప్త ఆర్ధిక సహాయం చేశారు. కీసర శివాజినగర్ కాలనికి చెందిన మైలారం శ్రీనివాస్ (చింటూ) రోడ్డు ప్రమాదంకు గురై చికిత్స పోందుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రమేశ్‌గుప్త ఆ కుటుంబంను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం 5వేల ఆర్ధిక సహాయం చేసి తన మానవత్వంను చాటుకున్నారు. కార్యక్రమంలో శీలం మల్లేశ్, వెంకటేశ్‌గౌడ్, సుంకరి ఆశోక్, మొరుగు దశరథలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**-10జీపీఏ సాధించిన ఇద్దరు విద్యార్థులు -97ఉత్తీర్ణత శాతం సాధించిన మోడల్ స్కూల్**




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 30) :తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. పది ఫలితాలో ఇద్దరు 10/10 జీపీఏ,సి. సాయిగాయత్రి, ఎస్. హర్షిత 9.8, ఎం.మధువర్ధన్, కె.శ్రీవాణి. కె.భార్గవి 9.7, ఎం.స్వాతి, పి.శ్రీజ, ఏ.అతియా 9.5జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ టేనావతి తెలిపారు. 100 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 97మంది ఉత్తీర్ణత సాధించారని, ఉత్తీర్ణత 97శాతం వచ్చిందని తెలిపారు. 10జీపీ సాధించిన టి.సాయిమనోజ్ఞా, వి.జ్యోతిస్నాలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థులు మరింత కష్టపడి ఉన్నత చదువులు చదవాలని సూచించారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకువచ్చిన విద్యార్థులను అభినందించారు.

సత్యసాయి పాఠశాలలో....2023-24 విద్యాసంవత్సరంలో 10వ తరగతి ఫలితాలో శ్రీసత్యసాయి గ్రామర్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులు విజయ దుందుంబి మ్రోగించారు. పాఠశాలలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ స్నేహలత తెలిపారు. సి.సిద్దార్ధరెడ్డి 10జీపీఏ,హర్శిత, మేఘన, హర్షవర్ధన్ 9.8 జీపీఏ, అశ్విని, కిరణ్, కుమార్‌లు 9.7జీపీఏ సాధించారన్నారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించి స్వీట్లు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు.

# పేదింటి నిర్మాణానికి రాధాకృష్ణ చారిటబుల్ మెమోరియల్ ట్రస్ట్ చేయూత



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 30): కడ్తాల్ మండల కేంద్రంలోని రెండవ వార్డుకు చెందిన మంగళపల్లి మహేష్ ఇంటి నిర్మాణానికి ర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుసుకున్న కడ్తాల్ జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ తన కుమారుడి పేరిట ఏర్పాటుచేసిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పేద కుటుంబానికి చేయూతనందించేందుకు ముందుకువచ్చారు. ఈమేరకు మంగళవారం మహేష్ ఇంటి నిర్మాణానికి కావలిసిన 30 సిమెంట్ బస్తాలను రాధా కృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నుండి అందించి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ మాట్లాడుతూ మండలంలోని నిరుపేద కుటుంబాలకు తమ ట్రస్ట్ నుండి ఎల్లవేళలా మా సేవలు అందిస్తామని తెలిపారు. రాబోవు రోజుల్లో ట్రస్ట్ సేవలను మరింత విస్తృతంగావంచి ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ యూత్ అధ్యక్షులు కొప్పు కృష్ణ , నాయకులు బాలకృష్ణ, పవన్, నరేష్ యాదవ్ ,కంబాల పల్లి అంజి, సురేష్, మహేష్ , రాజశేఖర్, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ స్కూల్స్..



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30): పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో అద్భుతంగా మార్కులు సాధించిన విద్యార్థులకు మణికొండ మున్సిపల్ నాయకులు రామక్రిష్ణారెడ్డి, తలారి మల్లేష్, శ్రీరాములు విద్యార్థులను సన్మానించి, ప్రధానోపాధ్యాయులు నిరంజన్‌కి అలాగే ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ స్కూల్స్ ముందుకు సాగుతున్నాయని అన్నారు. తల్లిదండ్రుల సహకారంతో, ఉపాధ్యాయుల కృషితో విద్యార్థుల పట్టుదలతో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం స్థాణింగా ఉన్న పెద్దలు అల్పాహారం అందించడం, సాయంత్రం వరకు స్పెషల్ క్లాసులు తీసుకోవడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా గ్రేడ్ పాయింట్లు 10 కి 10 సాధించిన కుశ్వంత్, 9.8 సాధిందిన భార్గవి, మిర్యామి అలాగే 10కి 9 సాధించిన 17 మంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# పది ఫలితాల్లో బాలికలదే పైచేయి

**- 500 మందికి 386 విద్యార్థులు ఉత్తీర్ణత - బాలురు 73% .బాలికలు 81 శాతం. మొత్తం 77% 2**

**- మాల్ 9.8 .మోడల్ స్కూల్ 9.8 మొదటి స్థానం - చింతపట్లలో రాష్ట్రస్థాయి క్రీడాకారిణి ఉమామహేశ్వరి 8.7% గ్రేడ్**



యాచారం మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30): 2024వ సంవత్సరం 10 ఫలితాలు ఉదయం 10 గంటలకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం హైదరాబాదులో విడుదల చేశారు. గత నెల మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు రాసిన పరీక్షల ఆధారంగా యాచారం విద్యాశాఖ కార్యాలయం లో ఎంఈఓ వెంకట్ రెడ్డి మంగళవారం ఒక్క ప్రకటనలో తెలిపారు. అనంతరం... యాచారంలో మోడల్ స్కూల్. కేజీబీవీ స్కూల్ తో పాటు మొత్తం 12 స్కూల్ ఉన్నాయి. 2023 వ సంవత్సరంలో పదిలో నందివనపర్తి. మాల్ మొదటి స్థానంలో నిలిచింది. ఈ సంవత్సరం ఫలితాల్లో మాల్. గునుగల్ మోడల్ స్కూల్ 9.8 గ్రేట్ సాధించింది. నందివనపర్తి 52 మంది. 49 మంది ఉత్తీర్ణత 94 శాతం 9.5. 2. గునుగల్ 12 మంది కి 11 మంది ఉత్తీర్ణత. 92 శాతం. 9.2 చింతపట్ల 14 మందికి 11 మంది ఉత్తీర్ణత 92 శాతం. 8.7 గ్రేడ్. 4 మేడిపల్లి 61 మందికి 49 మంది ఉత్తీర్ణత 80%. 8.5 గ్రేడ్ .5. యాచారం 70 మందికి 51 మంది ఉత్తీర్ణత 73%. 8.8 గ్రేడ్.6 చింతుల్ల 16 మందికి 13 మంది ఉత్తీర్ణత 80%. 8.7 గ్రేడ్ .7 మాల్ 72 మందికి 54 మంది ఉత్తీర్ణత 75% 9.8 గ్రేడ్. 8 నల్లవెల్లి 18 మందికి 11 మంది ఉత్తీర్ణత 61 శాతం 8.7 గ్రేడ్. 9 కొత్తపల్లి 26 మందికి 16 మంది ఉత్తీర్ణత 62% 8 గ్రేడ్. 10 కేజీబీవీ యాచారం 44 మందికి 33 మంది ఉత్తీర్ణత 75% 8.7 గ్రేడ్. 11 కురుమిద్ద 22 మందికి 12 మంది ఉత్తీర్ణత 55% 8.2 గ్రేడ్.12 గునుగల్ మోడల్ స్కూల్ 93 మందికి 76 మంది ఉత్తీర్ణత 82% 9. 8 గ్రేడ్ సాధించారు. మొత్తం 500 మందికి 386 మంది ఉత్తీర్ణత యాచారం మండలంలోని సాధించారు. బాలురు 73% బాలిక లది 81 శాతం. మొత్తం 77.2 విద్యార్థుల ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 2023. 2024 పది ఫలితాల్లో మాల్ స్కూల్ నిలబెట్టుకుంది. గునుగల్ మోడల్ స్కూల్ 10లో టాప్ గా నిలిచింది. ప్రజలు విద్యార్థు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను అభినందించారు. చింతపట్లలో రాష్ట్రస్థాయి క్రీడాకారిణి 8.7 ఉత్తీర్ణత

మండలంలోని చింతపట్ల గ్రామానికి చెందిన ఉమామహేశ్వరి నిరుపేద కుటుంబంలో పుట్టి అటు క్రీడల్లో ఇటు చదువుల్లో 10లో 8.7 ఉత్తీర్ణత సాధించింది. గ్రామస్తులందరూ ఆ విద్యార్థిని సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాలీబాల్ లో 2 సార్లు బహుమతి సాధించింది. రాష్ట్రస్థాయి పోటీల్లో 5 సార్లు జిల్లాల్లో జట్టు పథకాలు సాధించింది. ప్రభుత్వ పాఠశాలలో క్రీడలతో పాటు చదువులో విద్యార్థులను నైపుణ్యత పెంచుతున్నారని పి ఈ టి సాబేర్ తెలిపారు.

# ఫార్మాసిటి రద్దుచేసి రైతులకు ఇస్తామన్న భూములేవి

**- కాంగ్రెస్ పార్టీ కల్లిబొల్లి మాటలు ప్రజల నమ్మరు - మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్,ఏఎంసీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 30): కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో పార్మాసిటి రద్దు చేసి, రైతులకు తిరిగిభూములు ఇస్తామన్న మాటలు నీటి మూటలేనా అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ సురసాని సురేందర్‌రెడ్డిలు ప్రశ్నించారు. మంగళవారం కందుకూరు మండలం ముచ్చర్ల,ఉట్లపల్లి, సాయిరెడ్డి గూడ గ్రామాలలో చేవేళ్ళ పార్లమెంట్ అభ్యర్థి కాసాని గెలుపును కోరుతూ పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు జి.లక్ష్మి నర్సింహారెడ్డి, నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బడుగు బలహీన వర్గాలకు చెందిన కాసాని జ్ఞానేశ్వర్ చేవేళ్ళ పార్లమెంట్‌కు టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. నేడు బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని, కాంగ్రెస్ మాయమాటలను నమ్మే పరిస్థిలో ప్రజలు లేరని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో పార్మాసిటిని రద్దు చేసి భూములు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ అబ్బద్దపు ప్రచారాలను ప్రజలు నిలదీస్తున్నారని అన్నారు. మరొక సారి మోసం చేయడానికి వస్తున్న కాంగ్రెస్, బీజేపీలను నిలదీయాలన్నారు. చేవేళ్ళ గడ్డపైన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో ముచ్చటగా మూడోసారి గులాబి జెండా ఎగరడం ఖాయమని ఈసందర్భంగా ధీమా వ్యక్త చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఇందిరదేవేందర్, మాజీ డైరెక్టర్లు పొట్టి ఆనంద్, సామ ప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గణేష్, జ్యోతిచంద్రశేఖర్, జంగయ్య, నర్సింహ, నాయకులు ఎలుక మేఘనాథ్‌రెడ్డి, ఆనేగౌని దామోదర్ గౌడ్, కొండల్‌రెడ్డి, బర్కం వెంకటేష్, తాళ్ళ కార్తిక్, దర్శన్‌రెడ్డి, బొక్క దీక్షిత్‌రెడ్డి, సామయ్య, గోవర్ధన్, సంజీవ రెడ్డి, దేశం కృష్ణారెడ్డ, వెంకట్‌రెడ్డి, జైపాల్, జంగయ్య, డేరంగుల మోహన్, బండ నర్సింహ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యం

**- పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఇందిరా శోభన్, పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 30): కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యపడుతుందని కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇందిరాశోభన్, టిపిసిసి కార్యవర్గసభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో అన్నివర్గాల ప్రజలు హస్తం గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కడ్తాల్ మండల కేంద్రం అన్మాస్‌పల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ మండల కమిటి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థ డాక్టర్ మల్లు రవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఇందిరా శోభన్, పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రజలకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఇందిరాశోభన్, శ్రీనివాస్‌గౌడ్‌లు మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి రెండు దొందూ దొందేనని, గత పది సంవత్సరాలుగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం తెలంగాణలో కేసీఆర్ అవినీతి ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టారని, అలాగే కేంద్రంలో కూడా లోక్‌సభ ఎన్నకల్లో బిజెపి పార్టీని ప్రజలు తమఓట్లతో బొంద పెట్టాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలు, ప్రస్తుత మేనిఫెస్టోను వివరిస్తూ, తుక్కుగూడ జనజాతర మహాసభ ద్వారా ఏఐసిసి నేత రాహుల్‌గాంధీ ప్రకటించిన ఐదు న్యాయ గ్యారంటీలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని, మే 13న జరిగే పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇందిరా శోభన్, శ్రీనివాస్‌గౌడ్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాసరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు రామచందర్‌నాయక్, భాస్కర్‌రెడ్డి, శంకర్, అనిల్ యాదవ్, అశోక్, జగన్ యాదవ్, అజ్గార్ అలి, ఫణింద్ర గౌడ్, తులసిరాం, శ్రీరాములు, యాదయ్య, శ్రీను, రాజేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను రుణమాఫిపై రైతులు నిలదీయాలి

- గ్యారెంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ ను కర్రకాల్చి వాత పెట్టాలి
- వచ్చే సీజన్ నుంచి రైతుబంధును కూడా నిలిపివేసే ప్రమాదం పొంచి ఉంది
- కాంగ్రెస్ బిజెపికి ఓటు వేస్తే గ్రామాలకు, రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదు
- స్ట్రీట్ కార్నర్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్

యాలాల మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30): మండల పరిధిలోని జుంటుపల్లి, లక్ష్మినారాయణపూర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పైలెట్ రోహిత్ రెడ్డి గ్రామంలో స్ట్రీట్ కార్నర్ సమావేశంలో పాల్గొన్నారు. కొండాకు ఓటు వేస్తే కొండంత కష్టాలుప్రజలకు చిక్కడు దొరకడు..కాంగ్రెస్ కు ఓటు వేసి కష్టాలు తెచ్చుకున్నారు ఆగస్టు 15న రుణమాఫీ కాకపోతే స్థానిక ఎమ్మెల్యే రాజీనామా చేస్తారా తాండూరులో పొలాలు ఎండిపోతూ,తాగునీరు లేక ప్రజలు అల్లాడుతుంటే తాండూరు నీళ్లు కొడంగల్ కు తీసుకెళ్తుంటే స్థానిక ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారు. ఈ ఎన్నికల్లో రైతులు మరోసారి తప్పు చేయద్దు బీఆర్ఎస్ హయాంలో సబ్బండ వర్గాల సంక్షేమం లోక్ సభ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేయండి పైలెట్ రోహిత్ రెడ్డి పార్లమెంటు ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ జెడ్పి చేర్మెన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను వచ్చేనెల 13 తేది జరిగే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద కాదు నీ కుటుంబ సభ్యులపై ఒట్టు పెట్టి చెప్పు ఆగస్టు 15న రుణమాఫి చేస్తా అని మరోసారి మోసపోకుండా కారు గుర్తుకు ఓటు వేసి పొరపాటును సరిదిద్దుకుందాం రెండు దఫాలుగా ఎంపీలుగా ఉన్న వ్యక్తులు తాండూరుకు ఏం చేశారో చెప్పాలి ఎన్నికలు రాగానే బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూటుబూటు మార్చి పంచకట్టుతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నాడు ఎన్నికలు అయిపోగానే మల్లా ఐద్దేళ్ళు మీకు కనిపించడు బీఆర్ఎస్ మీకు అండగా ఉంటుంది. ప్రజలతో ఉంటుంది పైలెట్ రోహిత్ రెడ్డికీ మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాజీ సొసైటీ డైరెక్టర్ కృష్ణ కుమార్,శేఖర్ రెడ్డి, జుంటుపల్లి హనుమంతరావు, కోయిలకొండ భీములు, అక్కంపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మినారాయణ, నారాయణ, మాజీ ఉప సర్పంచ్ అశోక్, పగిడిపల్లి కోస్గి వెంకటేష్, ప్రకాష్ గౌడ్,నరహరి గౌడ్,మాజీ ఉప సర్పంచ్ రవీందర్ గౌడ్,మోహన్,కొండి అంజి, అంజిలప్ప,తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికలలో కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం

★ వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30): పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలిపించుకుందామని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మద్గుల్ చిట్టెంపల్లిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోవు పార్లమెంటరీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గోపాల్, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సంతోష నర్సింలు, సీనియర్ నాయకులు మేక చంద్ర శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు, నాయకులు బి. నర్సింలు, ఆర్. మల్లేశం, కిషోర్, ముర్తుజా అలీ, సోషల్ మీడియా మల్లేష్, యూత్ అధ్యక్షులు గిరీష్ కొఠారి, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారు బైక్ ఢీ ఓ యువకుడికి తీవ్ర గాయాలు

## చన్‌గోముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 30): కారు-బైకును 'ఢీ'కొట్టడంతో ఓ యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన వికారాబాద్ జిల్లా పరిధిలోని చేన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. పూడూరు మండల పరిధిలోని అంగడిచిట్టంపల్లి గ్రామానికి చెందిన విరజానంద్(28) మన్నెగూడ నుండి స్వగ్రామమైన అంగడిచిట్టంపల్లి గ్రామానికి తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గమధ్యలో కండ్లపల్లి గేటు సమీపంలో ఎదురుగా వస్తున్న కార్ టీఎస్ 34 సి 9064 నెంబర్ గలిగిన కారు డ్రైవర్ అతివేగంతో అజాగ్రత్తతో నడపడంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఈ ఘటనలో బైక్ పై ఉన్న విరజానంద్ తలకు తీవ్రమైన రక్త గాయాలు ఆయి కుడి చేయి విరిగింది చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సిసిఐ కర్మాగారంలో 22 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- కేంద్ర కర్మాగారాల సీఎండీ సంజీవ్ భంగా



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (30 ఏప్రిల్): వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని తాండూరు మండల పరిధి కరణ్ కోట్ గ్రామ పంచాయతీల వెలసిన సిసిఐ కర్మాగారంలో 22 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం నిర్వహించిన కేంద్ర కర్మాగార సీఎం డి సంజీవ్ బంగా. మంగళవారం సి సి ఐ కర్మాగారంలో నూతనంగా రూపాయలు 12 కోట్లతో ప్లే యాజ్ హోల్డింగ్ సిస్టం పనులు, 10 కోట్లతో కోల్ షెడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసిఐ కర్మగారంలో నాణ్యమైన సిమెంటును ఉత్పత్తి చేసేందుకు వీటిని నూతనంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పవర్ తో వాడి మట్టి, మెటీరియల్ను ప్లే యాష్ వాడుతున్నట్లు పేర్కొన్నారు. దీని ద్వారా ఎంతో నాణ్యమైన సిమెంట్ ఉత్పత్తి చేయొచ్చని పేర్కొన్నారు. సిమెంట్ లో కలిపి బొగ్గును కర్మాగారం ఆవరణలో వర్షాలకు నాన్న కుండా ఉండేందుకు 10 కోట్ల రూపాయలతో కోల్షేడును పాయింటును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 200 మీటర్ల పొడవు 100 ఫీల్డ్ లో వెడల్పు పెద్ద ఎత్తున కూల్చేడును నిర్మిస్తున్నామన్నారు. అభివృద్ధి చేసేందుకు కర్మాగార సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు ప్రతి సంవత్సరం సిమెంట్ ఉత్పత్తి లక్ష్యంగా చేసుకొని పనిచేస్తున్నారని తెలిపారు. కర్మాగార అభివృద్ధికి ప్రైవేటు కంపెనీలకు దీటుగా పోటీపడుతున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్మాకార జిఎం మహాన, టెక్నికల్ మేనేజర్ అగర్వాల్,మెకానిక్విపుల్ కుమార్ పర్సనల్ హెచ్ఓడి అమిత్ రంజన్, ప్రొడక్షన్ మేనేజర్ మనోహర్, ఎలక్ట్రికల్ హెచ్ఓడి రమణమూర్తి, సిమెంట్ మిల్ ఇంచార్జ్ తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్ట గ్రామానికి రక్ష

## మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి




బోడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలెట్.

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30): తాండూరు మండలం జనుగుర్తి గ్రామపంచాయతీలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ప్రజలు తమ పొలాలలో పంట లాభసాటిగా వచ్చే విధంగా దీవించమని బొడ్రాయి ప్రతిష్టతో గ్రామానికి రక్ష కలగాలని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు మండల జిన్గుర్తి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలకు పైలెట్ రోహిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. బొడ్రాయి ప్రతిష్టాపనతో గ్రామానికి రక్షణ కలగాలని, ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల పార్టీ టిఆర్ఎస్ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి,గ్రామ పెద్దలు రామ్ లింగారెడ్డి,వడ్డెర సంఘం నాయకులు వడ్డే రాములు, గ్రామ పెద్దలు యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయండి

## ఏవో ఈజీఎంఎం మమత



పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 30): ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశం వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఏవో ఈజీఎంఎం మమత అన్నారు. మండల పరిధిలోని కండ్లపల్లి ఎనికేపల్లి గ్రామాలలో పర్యటించి ఉపాధి హామీ పనులు పరిశీలించారు. పని ప్రదేశాల వద్ద కనీస సౌకర్యాల కల్పన గురించి కూలీలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశం వద్ద పాటించాల్సిన పలు సూచనలు సలహాలు చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పని వేళలు ఉదయం 6 నుంచి 10 వరకు పనులు చేయాలని సూచించారు ఉపాధి హామీ కొలతల ప్రకారం పనులు చేసినప్పుడే పెరిగిన కూలీల వేతనం 300 రూపాయలు వస్తుందని అన్నారు. పని ప్రదేశాల వద్ద టెంట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు నీళ్ళు కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనులతో కూలీలకు జరిగే లబ్ధి గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పాండు, ఏపీవో రాములు, ఈసి అశోక్, టిఏలు బాలాజీ, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ కరీం ఖాన్, మెట్లు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

